# రైతన్నల సంబరాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి

**- ఒకనాడు నీళ్లకు గతిలేని స్థితి పశువులకు గడ్డి లేని పరిస్థితి**

**- కృష్ణా నీటి వాటా తేల్చకుండా కేంద్రం 9 ఏళ్లుగా నాన్చుతున్నది**

**- ఏదుల పంప్ హౌస్ ను సందర్శించి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు సాధించిన సంధర్భంగా ఏదుల రిజర్వాయర్ లో రైతన్న సంబరాలు నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాట్లాడుతూ, వెయ్యేండ్ల భవిష్యత్ ను కేసీఆర్ కలగన్నారు. ఆయన గులాబీ జెండా ఎగరేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. రాష్ట్రం తెచ్చిన కేసీఅర్ కు ప్రజలు అధికారం ఇచ్చారు. నేడు దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ అభివృద్ధితో పోటీ పడలేదు, ఒకనాడు నీళ్లకు గతిలేని స్థితి, పశువులకు గడ్డి లేని పరిస్థితి, నేడు తెలంగాణలో పండే పంటలు కొనలేమని కేంద్రం చేతులెత్తేసే పరిస్థితి, ప్రతి ఒక్కరికి సంక్షేమం, ప్రతి కుటుంబానికి పథకం, సంక్షేమ గురుకుల పాఠశాలలు తెలంగాణకు రావడం ఖాయం, పాలమూరు రంగారెడ్డితో నీళ్లిస్తాం అని 2009లోనే కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ప్రాజక్టులు పూర్తిచేశారు. కొత్తగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2015 జులై 11న శ్రీకారం చుట్టారు. ఈ పథకానికి రూపశిల్పి కేసీఆర్, ఉమ్మడి పాలమూరు జిల్లాలో 10 లక్షల ఎకరాలకు, రంగారెడ్డి, నల్గొండల్లో 2.50 లక్షల ఎకరాలకు నీళ్లు ప్రాజెక్టు కట్టకుండా అనేక రకాల కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. రూ.5 లక్షల చొప్పున రైతులకు ఇచ్చి వారి సహకారాలతో ప్రాజెక్టు పనులు తుది దశకు తీసుకువచ్చాం. నీళ్ల కేటాయింపు లేదని కేంద్రం, అంధ్రా ప్రభుత్వాలు అడ్డుపుల్లలు వేశాయి. కృష్ణా నీటి వాటా తేల్చకుండా కేంద్రం 9 ఏళ్లుగా నాన్చుతున్నది. నీటి వాటా తేల్చలేదని కేంద్రానికి ఈ దేశంలో ప్రజలను బాగుచేస్తుందా నీటి వాటా ఎప్పుడైనా తేల్చుకోండి మేం ప్రాజెక్టు కట్టడం ఖాయం అని కేంద్రానికి స్పష్టం చేశారు. కేంద్రం అడ్డంకులు అధిగమించి పర్యావరణ అనుమతులు సాధించాం. ఇదొక చారిత్రక ఘట్టం, చరిత్రలో చాలా తక్కువ వర్షపాతం నమోదయిన సంధర్భం ఎవరూ కలగనలేదు. ఇక్కడ ప్రాజెక్టు వస్తది, లక్షల ఎకరాలకు నీళ్లొస్తాయి, మొత్తం 90 టీఎంసీల నీళ్ల సామర్థ్యం గల రిజర్వాయర్లు నిర్మించుకున్నాం. అన్ని నీళ్లు ఒక్కసారి నిలుపుకుంటే భూగర్భజలాలు ఉబికి వస్తాయి. భవిష్యత్ లో ఒకటి, రెండేళ్లు వానలు



రాకున్నా వ్యవసాయానికి ఢోకా ఉండదు, నీళ్లిచ్చిన కేసీఆర్ కు పాలాభిషేకంతో అభినందించారు. ప్రజల కోసం, రైతుల కోసం పనిచేయడానికి చేతగాని నాయకులు ఎన్నికలు దగ్గరకు రాగానే ఊర్ల మీద పడ్డారు. 60 ఏళ్లలో గత పాలకులు, నాయకులు పాలమూరును ఎడారి చేస్తే కేసీఆర్ గారు పచ్చదనంతో నింపారు. నీళ్లు, కరెంట్, విద్య, వైద్యం అన్ని రంగాలలో కేసీఆర్ అభివృద్ధి చేశారు. మీ వద్దకు వచ్చే నాయకులతో కేసీఆర్ చేసినవి చెప్పిన వాళ్లం చేస్తారో అడగండి, లోకమున్నంత వరకు వ్యవసాయం ఉంటుంది. అందుకే కేసీఆర్ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారు. అండగా నిలిచిన కేసీఆర్ మీరందరూ ఆశీర్వదించాలి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యావరణ అనుమతులు సాధించిన సంధర్భంగా ఏదుల రిజర్వాయర్ లో ఏర్పాటు చేసిన రైతన్నల సంబరాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, భారీ ఎత్తున హాజరైన రైతులు, ప్రజలు, ఏదుల రిజర్వాయర్ లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ప్రజలు, ఈ సంధర్భంగా పెద్దమందడి, ఖిల్లాఘణపూర్ మండలాల నుండి బీఆర్ఎస్ లో చేరిన 250 మంది. వనపర్తి నుండి ఏదుల రిజర్వాయర్ వరకు 300 బైకులతో యువకుల భారీ ర్యాలీ నిర్వహించారు.

## గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని నిరసన



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, పిలుపు మేరకు గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని అలాగే ఆర్ఎస్పి, అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రా వ్యాప్త జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న రాజీవ్ చౌరస్తాలో రోడ్ మొత్తం బ్లాక్ చేసి శాంతియుతంగా నిరసన కార్యక్రమం వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్, నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్నెం, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మండ్ల మైబూస్, వనపర్తి మండల అధ్యక్షులు దండు రాజు, రేవల్లి మండల అధ్యక్షులు బంకల అజయ్, పెద్దమందడి మండల అధ్యక్షులు బుల్లెద్దుల కృష్ణ ముదిరాజు బివిఎఫ్ జిల్లా కో కన్వీనర్ నాగనమోని సుభాష్ చంద్ర ముదిరాజ్ మరియు గోపాల్పేట్, పెద్దమందడి, రేవల్లి, వనపర్తి మండలం%డ%టౌన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ స్వీపర్లు కనీస వేతనం చెల్లించాలి



మక్తల్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): స్కూల్ స్వీపర్లు గత 49 రోజుల నుండి వారి హక్కుల కొరకై ధర్నా చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుంది. స్వీపర్లు ఉదయం వెళ్లి బడిని శుభ్రపరిచి విద్యార్థులకు, కావలసిన సదుపాయాలు కూర్చి పెట్టి, గంట కొట్టిన తర్వాత ఉపాధ్యాయులు వెళ్లి విద్యార్థులకు విద్యను బోధిస్తారు. చాకిరి చేసే స్వీపర్లకు కొంతమందికి రూ.1600/- రూపాయలు మరికొంత మందికి రూ.4000/- రూపాయలు జీతాలు ఇవ్వడం ప్రభుత్వానికి సిగ్గుచేటు. ఎందుకనగా ఈరోజు ఏ కూలీ పనికి వెళ్లిన రోజుకు 500 నుండి 600 వరకు తెచ్చుకుంటున్నారు. కానీ స్వీపర్లకు దురదృష్టం వెంటాడుతుంది.

అన్ని శాఖల వారికి జీతాలు పెంచి స్కూల్ స్వీపర్ల జీతాలు పెంచకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యం. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా స్వీపర్లను పట్టించుకోవడం లేదు తెలంగాణ ప్రభుత్వంలో 5000 మంది ఉన్న స్వీపర్లు 2000 మంది చనిపోయినారు. ఇకనైనా ప్రభుత్వము మేలుకొని బంగారు తెలంగాణ అని చెప్పుకునే కెసిఆర్ ముఖ్యమంత్రి స్కూల్ స్వీపర్ల కనీస వేతనము రూ.27,000/- జీతం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఒకవేళ చేయని పక్షాన నిర్లక్ష్యం వహిస్తే స్వీపర్ల పక్షపాతిగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి జీతాలు పెంచే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఉమ్మడి మహబూబ్ నగర్ లో జిల్లా లో అరుదైన వైద్యం

**- శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందానికి అభినందనలు- డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో హనుమంతు అనే పేషంటు అర్ధరాత్రి తీవ్రమైన ఆయాసం మరియు ఉబ్బసంతో రావడం జరిగింది. రక్త పరీక్షలు చేయగా క్రియాటిన్ (కిడ్నీ సమస్య) చాలా ఎక్కువగా ఉండడం రక్తంలో యాసిడ్ శాతం పెరిగి రక్త శాతం తక్కువగా ఉండడం చూసి డాక్టర్స్ వెంబడే స్పందించి ఐసీయూ అడ్మిషన్ చేసుకుని నాన్ ఇన్వెన్సీయూ వెంటిలెటర్ పై అర్ధరాత్రి సమయంలోనే ఎమర్జెన్సీ డయాలసిస్ కూడా జరుగుతుంది. ఇటువంటి ప్రక్రియ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మొట్టమొదటిసారి మన శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించి. పేషెంట్ ప్రాణాలు బయటపడటం మొదటిసారి ఇటువంటి ఎమర్జెన్సీ కేసులను హ్యాండిల్ చేసినటువంటి నెఫ్రాలజీ అండ్ జనరల్ మెడిసిన్ డాక్టర్లకు మరియు వైద్య బృందానికి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్, భరత్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, : నాబార్డు ఆధ్వర్యంలో ఫ్యాబ్రిక్ పెయింటింగ్పై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలో శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాబార్డు గ్రామీణ మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్పై ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. 15 రోజుల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్తో పాటు 750 ట్కస్టైపెండ్ అందిస్తారని తెలిపారు. గ్రామానికి చెందిన వంగ పుల్లమ్మ, ఎల్లారెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాలను రవీందర్రావు పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు సిరిగిరి లక్ష్మి, అజ్మీర బాల్యానాయక్, ఎంపీటీసీ మూడావత్ కవిత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, గ్రామాధ్యక్షుడు కొలనూరి వేణుగోపాల్, నాబార్డు డీజీఎం మనోహర్రెడ్డి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్రెడ్డి, ఏపీఎం సుదర్శన్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, కొత్తింటి హన్మంతరెడ్డి, రాజిరెడ్డి, బాల్రెడ్డి, రాంరెడ్డి, అంజిరెడ్డి, నాబార్డు బృందం సభ్యులు నరేశ్, మల్లికార్జున్, కరుణాకర్ పాల్గొన్నారు.

# స్కూల్ ప్రిన్సిపాల్ వేధించాడని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**- తన కొడుకు మృతికి ప్రిన్సిపాల్ వేధింపులే కారణమంటూ ఆరోపిస్తున్న తల్లి**



పాలేరు, ఆగస్టు12(తీన్మార్ న్యూస్): ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి టీసీ కోసం స్కూలుకి వెళ్లగా, స్కూల్ ప్రిన్సిపాల్ వేధించాడని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో వెలుగు చూసింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హైదర్ సాయిపేట గ్రామానికి చెందిన గుగులోత్ కృష్ణ-రాణి కుమారుడు విష్ణువర్ధన్ (16) ఖమ్మంపట్నంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పదో తరగతి ధమ్మాయిగూడెంలోని సరస్వతి విద్యాలయంలో చదువుకున్నాడు.కాగా విష్ణువర్ధన్ తన పేరెంట్స్ తోకలసి గత సోమవారం రోజున టీసీ కోసం సరస్వతి విద్యాలయానికి వెళ్ళాడు.అక్కడ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విష్ణువర్ధన్ పేరెంట్స్ తోపాటు స్కూల్ సిబ్బంది ముందు వేధించాడని, మనస్తాపానికి గురైన విష్ణువర్ధన్ గడ్డి మందు తాగాడు. చికిత్స కోసం ఖమ్మం, హైదరాబాద్ ఆస్పత్రులకు తీసుకెళ్లారు. హైదరాబాదులో చికిత్స అందించిన విష్ణువర్ధన్ ఆరోగ్యం మెరుగవ్వలేదు. దీంతో పరిస్థితి చేయి దాటిపోయిందని, ఇంటికి తీసుకెళ్లమని అక్కడ వైద్యులు తెలపడంతో ఖమ్మం చేరుకున్నారు. శనివారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతుంటే మరణించాడని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తన కొడుకుని వేధించడం వల్లనే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి తల్లి రాణి ఆరోపిస్తుంది.ఈ సంఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం

**- బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్**

దేవరకొండ, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరుద్యోగుల పక్షాన గ్రూప్ 2 ను పోస్ట్ ఫోన్ చెయ్యాలని ఆర్ఎస్పి సత్యాగ్రహ దీక్ష అడ్డుకొని హౌస్ అరెస్ట్ చెయ్యడాన్ని నిరసిస్తూ దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఉన్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు శాంతియుత మౌన దీక్ష చేస్తున్న దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ, ప్రజాస్వామ్యం బద్ధంగా దీక్ష చేస్తున్న ఆర్ఎస్పి ని హౌస్ అరెస్ట్ చెయ్యడం ప్రజాస్వామ్యం అపహాస్యం చెయ్యడమే అని తెలిపారు. తెలంగాణ నిరుద్యోగ



యువత గ్రూప్ 2ను పోస్ట్ ఫోన్ చెయ్యాలని అనేక నెలలుగా చేస్తున్న ప్రభుత్వం మాత్రం వంటెడ్డు పోకడలు పోతూ నిరుద్యోగుల గోడు వినే పరిస్తుల్లో ప్రభుత్వం లేదు, కావున రాబోయే రోజులల్లో యావత్ తెలంగాణ సమాజం టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమం లో సలహాదారులు డా. రాజారావు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ స్వేరో, మహిళా కన్వీనర్ లలిత, మొగులయ్య, ఇమ్రాన్, జాన్, తరుణ్, శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద కురువ కుటుంబానికి విజేఆర్ నేత వర్కటం ఆర్థిక సహాయం





నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా, మాగనుర్ మండలంలోని కురువ కులస్తులకు అండగా విజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మపల్లి గ్రామంలో 55వేల రూపాయలతో ఇంటి నిర్మాణానికి సహకారం, మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి, మాగనూరు మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో పుండి కూర నర్సమ్మ , శివప్ప లకు చెందిన శనివారం మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి పరిశీలించారు. కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద రూ.5000/- రూపాయలు నగదు, రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వర్కటం మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కుటుంబానికి 55 వేల రూపాయలతో నూతన రేకులు సిమెంట్ ఇటుకలు ఇతర సామాగ్రి అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాధితులు వర్కటం జగన్నాథ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పేద విద్యార్థినికి మేఘారెడ్డి చేయూత

**- 15వేలు ఆర్థిక సాయం అందజేసిన స్థానిక కాంగ్రెస్ నేతలు**

పెబ్బేరు, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): ఉన్నత విద్యనభ్యసించడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేద విద్యార్థినికి కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందజేసి మంచి మనసును చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే పెబ్బేరు మున్సిపాలిటీలోని బీసీ కాలనీకి చెందిన విద్యార్థిని తులసి, ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో 970 మార్కులు సాధించి,హైదరాబాద్ లో కోటి ఉమెన్స్ కళాశాలలో డిగ్రీ సీట్ పొంది, అక్కడికి వెళ్లి చదువుకోవడానికి స్తోమత లేక విచారిస్తున్న తరుణంలో కాలేజీ ఫీజు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలోనే పెబ్బేరు టీడీపీ నాయకులు రాజశేఖర్ కు విద్యార్థి పరిస్థితిని గురించి స్థానిక నేతలు, కుటుంబ సభ్యులు వివరించారు. దీంతో ఈ విషయాన్ని ఆయన మేఘారెడ్డి



దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మేఘారెడ్డి సదరు విద్యార్థినికి శనివారం స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సర్వేష్ 15వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాగా చదువుకొని తల్లిదండ్రులు, మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని, వారు సూచించారు. విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన మేఘారెడ్డికి కుటుంబ సభ్యులు, నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- బీఆర్ఎస్ అవినీతి పాలన నచ్చకనే కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నామన్న కార్యకర్తలు, నాయకులు- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తూడి మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు12 (తీన్మార్ న్యూస్): గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను అరాచకాలను భరించలేక పోతున్నామని, నాయకులు ఒంటెద్దు పోకడ పోతూ గ్రామంలోని ఇతర నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదేమని ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నారని వాపోయారు. నేడు వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అవినీతి అక్రమ లపాలనకు ఎదురుగా నిలిచి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న తూడి మేఘారెడ్డి సమక్షంలో తామందరం కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలన్న భావనతో నేడు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కేంద్రంలోని నందిహిల్స్ లో గల తన క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 40 మంది, పెద్దమందడి మండలం మనగిల్ల గ్రామానికి చెందిన 63 మంది, పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన 12 మంది కాంగ్రెస్ పార్టీ జెండాలను కప్పి మర్యాదపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి


**- మోటర్ ఆపేందుకు వెళ్లగా ప్రమాదం**



పాలేరు, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): పొలానికి నీళ్లు పెట్టేందుకు ఆన్ చేసిన మోటర్ ఆపేందుకు వెళ్లి ఓ రైతు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మరణించిన సంఘటన శనివారం ఉదయం తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిండిప్రోలు పంచాయతీ శివారు పాపాయిగూడెం గ్రామానికి చెందిన పిడియాల సీతారాముల (52) తనకున్న ఎకరం వ్యవసాయ భూమిలో కొంత వరిపొలం వేశాడు. ఈ రోజు (శనివారం) తెల్లవారుజామున పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి మోటార్ ఆన్ చేసి ఇంటికి వచ్చాడు. తిరిగి ఉదయం సుమారు 6గంటల సమయాన మళ్ళీ పొలం వద్దకు వెళ్ళాడు. మోటార్ ఆపే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదా ఘాతానికి గురై రైతు సీతారాములు అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి వెళ్ళిపరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్నీ ఖమ్మం పెద్దాసుపత్రికి తరలించారు.

మృతుడికి భార్య అచ్చమ్మ ఇద్దరు కుమారులున్నారు.

## ముత్యాలమ్మ ఆలయ నిర్మాణంకై రూ.30వేలు అందించిన రాయల



పాలేరు, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): కొక్కిరేణిలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం టీపీసీసీ సభ్యులు, పాలేరు నియోజకవర్గ నాయకుడు రాయల నాగేశ్వరరావు తన వంతు సహాయంగా రూ.30,000/- రూపాయలు అందించారు. శనివారం కమిటీ సభ్యులు రాయల నాగేశ్వరావు నివాసంలో ఆయనను కలిశారు. ఆలయ నిర్మాణం కమిటీ సభ్యుల కోరిక మేరకు రాయల తనవంతుగా సహాయంగా విరాళం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంట కృష్ణ,గుగ్గిళ్ళ అంబేద్కర్, గద్దల వీరభద్రం, యేసు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# నిఘా ఒక సాకు...!

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి ఆరున జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్నొక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగన తలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాస లేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికన్లు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు.వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్ధంగా చెప్పలేము.ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కళ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీ చేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సిన పని లేదు. ప్రతి దేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది.వాతావరణం గురించి పరిశోధించేందుకు పంపిన యు–2 అనే తమ విమానం టర్కీలో కనిపించకుండా పోయిందని పైలట్ మరణించినట్లు 1960లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ప్రకటించాడు. అందరూ నిజమే అని నమ్మారు. కానీ కొద్ది రోజుల తరువాత సదరు విమాన పైలట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ తమ వద్ద ప్రాణాలతో ఉన్నాడని నాటి సోవియట్ నేత కృశ్చేవ్ ప్రకటించి అమెరికా గాలితీశాడు. ఆ నిఘా విమానాన్ని ఆ ఏడాది మే ఒకటవ తేదీన సోవియట్ క్షిపణులు కూల్చి వేశాయి, పైలట్ బతికాడు. దాన్ని పంపింది నిజమే అని తరువాత ఐసెన్ హోవర్ అంగీకరించినా కనీసం విచారం కూడా ప్రకటించలేదు. తరువాత రెండు దేశాల మధ్య విబేధాలు మరింత ముదిరాయి. ఇక్కడ ఒక ఆసక్తికర అంశం గురించి చూడాలి. అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్ధించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది.2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి తమ ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు.ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.

## గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని
# బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా

**- పరీక్ష రద్దు చేసే వరకు పోరాటం ఆగేది లేదు**

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ**



పెబ్బేరు, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆగస్టు 12న గన్ పార్కులో దీక్ష చేపట్టాలని నిర్ణయించగా పోలీసులు అడుగడుగునా ఆం క్షలు విధిస్తున్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, విద్యార్థి సంఘాల నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు గ్రూప్–2 పరీక్షను వాయిదా వేయాలని జరుగుతున్న నిరసనలో భాగంగా శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఘనపురం కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో కేసీఆర్ సర్కార్ ఆడుకోవద్దని సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. టీఎస్ పీఎస్ పేపర్ లీకేజ్ తర్వాత పరీక్షలు నిర్వహించడానికి టైం చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మాట మార్చడమేంటని ప్రశ్నించారు. గ్రూప్ 2 నిరసనల్లో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు చేసే వరకు పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం పరీక్ష నిర్వహణకు టైం ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం దారుణమన్నారు. శాంతియుతంగా తెలిపే నిరసనను అడ్డుకోవద్దని విన్నవించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షులు గుడిసె రాంబాబు, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు జాంపల్లి రాముడు, మండల మహిళా అధ్యక్షురాలు బండారి సుజాత, పెబ్బేరు మండల నాయకులు గుడిసె వేణు, గంధం రాంచందర్, జాంపల్లి మనోహర్, గంధం అరుణ్ కుమార్, తిమ్మన్న, అశోక్, గుడిసె సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరెడ్డి సత్తెమ్మకు నివాళులర్పించిన శ్రీ చరణ్ రెడ్డి



పాలేరు, ఆగస్ట్ 12(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, గుర్వాయి గూడెం గ్రామానికి ముద్దిరెడ్డి సత్తెమ్మ (65) అనారోగ్యంతో శనివారం మరణించిన్నారు. ముదిరెడ్డి సత్తెమ్మ పార్థిక దేహానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేరు నియోజకవర్గ నాయకులు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కూసుమంచి మండలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి సత్యనారాయణ రెడ్డి (క్రిష్టపురం సర్పంచ్), యరబోలు శ్రీను ,బెల్లంకొండ కిరణ్, దాసరి వెంకన్న,కలీమ్, సరబుడ్ల నారాయణరెడ్డి, హరి నాయక్, సంకపల్లి నారాయణరెడ్డి, బొజ్జ గోవిందరెడ్డి, సరబుడ్ల కృష్ణారెడ్డి, బొజ్జ భుజంగం రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట రెడ్డి, శశిధర్ రెడ్డి,విజయ్, నవీన్, శేఖర్, రవి, పెద్ద రాంబాబు, అశోక్, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# పాత పెన్షన్ స్కీం విధానాన్ని అమలు చేయాలి

**- పెబ్బేరు మండల అధ్యక్షుడు దయానంద్**



పెబ్బేరు, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): పాత పెన్షన్ స్కీం విధానాన్ని అమలు చేయాలని టీఎస్సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెబ్బేరు మండల ఉపాధ్యాయులు భారీగా వెళ్లారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండల అధ్యక్షుడు దయానంద్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకు ముందే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక, సామాజిక భద్రత, గ్యారంటీ లేని సిపిఎస్ ను రద్దు చేసి 2 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు మేలు చేసే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపమైనటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిన్న స్వామి, శ్రీరంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్, చిన్న రాములు, రాజు, శివశంకర్, చంద్రశేఖర్ రెడ్డి, షణ్ముఖ శ్రీను, మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, కృష్ణయ్య గౌడ్, మోహన్ కుమార్, లోకేష్, దుర్గాప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీష్ రెడ్డి మార్కు
# అభివృద్ధితో లక్షల మందికి ఉపాధి

**- నాడు సమస్యలు చెప్పారు నేడు అభివృద్ధి గురించి చెబుతున్నారు**

**- ఆడవాళ్లు ఆలోచించి మరోసారి జగదీష్ రెడ్డిని ఆదరించాలి**

**- మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి**



సూర్యాపేట టౌన్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేస్తున్న మార్కు అభివృద్ధితో లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22, 36వ వార్డుల్లో మహిళలకు కోలాటం చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కళాశాల, రెండు మినీ ట్యాంక్ బండ్లు, మహాప్రస్థానంతో అభివృద్ధి సందడి నెలకొందన్నారు. నాడు ప్రజల వద్దకు వస్తే సమస్యలు చెప్పారని నేడు అభివృద్ధి గురించి చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. సూర్యాపేట ను జిల్లా కేంద్రంగా మార్చి పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ఆడవాళ్లు ఆలోచించి అభివృద్ధి చేసిన వారిని ఆదరించాలని అప్పుడే అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. మహిళలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. జిజే ఆర్ క్రీడలతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటలతో మానసిక స్థైర్యం పొందడం ఆనందంగా ఉందన్నారు. ఈ సూర్యాపేట పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ నాయకులు గందూరి ప్రకాష్, నాయకులు రాచకొండ కృష్ణ, గుడిసే శేఖర్, గోనే అశోక్, ఆయా వార్డుల మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**- సీపీస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్**



సూర్యాపేట టౌన్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్ ): పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, నూతన సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ టిఎస్ సిపిఎస్ ఇయు సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు ప్రభుత్వ ఉద్యోగులు హైదరాబాదులో జరిగే ధర్నాకు ఉద్యోగులు పెద్దసంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యునియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఏమాత్రం మేలు చేయని నూతన పెన్షన్ విధానం సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదు కు తరలివెళ్ళిన వారిలో జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు నరసింహ, జిల్లా కార్యదర్శులు నారాయణ సతీశ్ కుమార్, పల్లి వీరారెడ్డి, మోతె అధ్యక్షుడు పల్లెటి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు నేతికండ్ల విజయ్, శ్యామ్ సుందర్ రెడ్డి, సాలయ్య, వెంకన్న, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్, నాగేశ్వర్ రావు, రాజ్ కుమార్, వెంకన్న, సుధాకర్, ఉపేందర్ రెడ్డి, ప్రదీప్, సతీశ్, వెంకటేశ్వర్లు, హనీఫ్, మామిడి సురేందర్, మేడి శ్రీను, ఉపదేశ, తదితరులు పాల్గొన్నారు.

# థియేటర్ లలో గాంధీ సినిమా ఉచిత ప్రదర్శన



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 12(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని అన్ని థియేటర్ లలో గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శించ బడుతుందని కలెక్టర్ శ్రీ కోయ హర్ష తెలిపారు. భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 14 నుండి 24 వ తేదీ వరకు అన్ని థియేటర్ లలో ఉచితంగా వీక్షించవచ్చు అని తెలిపారు. 14 వ తేదీన ఉదయం 8 గం నుండి 11: 30 వరకు ,ఈ నెల 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1:30 వరకు ప్రదర్శన ఉంటుందని కావున అందరూ విద్యార్థులు, ప్రజలు చూడాలని కోరారు.

# విలేకరులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షించాలి



దామరచర్ల, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి లో విలేకరుల పై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దామరచర్ల మండల విలేకరుల బృందం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం విలేకరుల కోసం స్థలాలు కేటాయించి వేములపల్లి మండల విలేకరులకు స్థలాలు కేటాయించి ధ్రువపత్రాలు ఇవ్వగా ఇట్టి స్థలంలో వేములపల్లి విలేకరులు జెసిబి సహాయంతో శుభ్రం చేసుకుంటుండగా అక్కడ ఉన్న కొందరు అక్రమంగా దాడి చేసి వారిని గాయపరిచారని ఇట్టి దాడిని దామరచర్ల టి డబ్ల్యూ జేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. అట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షులు పోల్ గోవింద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ గోపి, కమిటీ సభ్యులు రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, పోలేపల్లి ఉదయ్ కుమార్, పోలేపల్లి బాబు, మంద లక్ష్మణ్, డి శ్రీను, విష్ణు, రాజు, గోలి కృష్ణమూర్తి, దాసు తదితరులు ఉన్నారు.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**- కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులే కారణం**



పెద్దేముల్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): పెద్దేముల్ మండల్ లో చాకలి కిష్టప్ప తండ్రి రామప్ప, వయస్సు 50 సంవత్సరాలు,వృత్తి వ్యవసాయం, నివాసం పెద్దేముల్‌గ్రామంలో శుక్రవారం రాత్రి కుటుంబ కలహాలతో, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది వ్యవసాయ పొలం వద్ద గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నడని తెలియగానే ఆస్పత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి చనిపోయిండని తెలిపారు. ఇట్టి విషయమై అతని భార్య చాకలి మనెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హెల్మెట్, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడపరాదు

**- పెద్దేముల్ ఎస్సై కాశీనాథ్**



పెద్దేముల్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): శనివారం సాయంత్రం మరేపల్లీ గేట్ సమీపంలో పెద్దేముల్ ఎస్సై కాశీనాథ్, వాహనాలను తనిఖీ చేసి వాహనాలు నడిపేవారు లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరి అన్ని వాహనాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ కూడా ఉన్నారు.

# నర్సరీల నిర్వహణలో అలసత్వం వద్దు

దిలావర్‌పూర్, : నర్సరీల నిర్వహణలో అలసత్వం వహించ వద్దని, మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను నిర్మల్ అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే ఆదేశించారు. దిలావర్‌పూర్ మండలం న్యూ లోలం, గుండంపల్లి గ్రామాల్లోన్ని నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్లు, గుండంపల్లిలోని 'మన ఊరు–మన బడి' పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీలకు ఆదాయం సమకూర్చే పనుల్లో భాగంగా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా, తడి, పొడి చెత్త వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని, వాటిపై ఎక్కువ దృష్టిపెట్టాలని ఆదేశించారు. 'మన ఊరు–మన బడి' పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈయన వెంట ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఈజీఎస్ ఏపీవో దివ్యరెడ్డి, స్థానిక సర్పంచులు సంగీత, ఒడ్నం సవిత కృష్ణ, జడ్పీటీసీ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సునీల్, స్వాతి, టెక్నికల్ అసిస్టెంట్లు రమణ, వెంకట్, ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందుల మహేశ్, బలరాం తదితరులు ఉన్నారు.

# "పేట" సిగలో పారిశ్రామిక కిరీటం

- 69 ఎకరాల్లో... సకల హంగులతో
- ఆటోనగర్ లో టిఎస్ఐఐసి కార్పొరేషన్ ఎండి నర్సింహ రెడ్డి, కలెక్టర్ వెంకట్రావ్ లతో మంత్రి జగదీష్ రెడ్డి సమీక్ష
- ఉపాధి కి కేరాఫ్ కానున్న ఇమామ్ పేట పారిశ్రామిక వాడ
- ఆటోనగర్ లో నిర్మితం కానున్న కార్మిక భవనం,ఈఎస్ఐ ఆసుపత్రి
- రూ16 కోట్ల మంజూరు కు ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికార యంత్రాంగం
- స్పీడు అందుకోనున్న నిర్మాణ పనులు - స్థానికంగా పెరుగనున్న ఉపాధి అవకాశాలు



సూర్యాపేట టౌన్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్ ): అభివృద్ధి లో పరుగులు పెడుతున్న సూర్యాపేట ఒడిలో ఇమామ్ పేట ఆటోనగర్ మరో మణిహారం కానుంది. జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న ఇమామ్ పేట లో ఆటోనగర్ నిర్మాణానికి సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో 69 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు శనివారం ఇమామ్ పేటలోని ఆటోనగర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కార్పొరేషన్ ఎండి నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఆర్డీవో ఇతర అధికారులతో కలిసి ఆటోనగర్ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి అక్కడే సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి చొరవ తో త్వరలో వందలాది పరిశ్రమలు ఇక్కడ కొలువుదీరనున్నాయి. తాజాగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ తో యువతకు, కార్మికులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయిదే మేరకు నిర్మాణాలను కోసం రూ. 16 కోట్ల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సకల హంగులు.. అద్భుత నిర్మాణాలు కార్మిక భవనం,ఈఎస్ఐ ఆసుపత్రి,విశాల రహదారులు, అబ్బురపరిచే కమాన్ లు నభూతో.. నభవిష్యత్ అన్న రీతిలో ఇమామ్ పేట ఇండస్ట్రియల్ పార్క్ లో సకల హంగులతో నిర్మాణాలు రూపుదిద్దు కోనున్నాయి. పారిశ్రామిక పార్క్ ముందు ఆకట్టుకునే కమాన్, ముందు రహదారి నుండి చివరి వరకు విశాలమైన రహదారులు, కార్మికుల శ్రేయస్సు కోసం కార్మిక సంక్షేమ భవనం, వారి ఆరోగ్యంకోసం సకల సదుపాయాలతో ఈఎస్ఐ ఆసుపత్రి వంటి నిర్మాణాలు రూపు దిద్దుకొనున్నాయి. నిర్మాణాలల నాణ్యత లో రాజీ పడే ప్రసక్తేలేదని మంత్రి జగదీష్ రెడ్డి అధికారులకు సూచించారు. అతి త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక పారిశ్రామిక పార్క్ లో ఇంకా చేపట్టవలసిన నిర్మాణాలు, సౌకర్యాల పై ప్రణాళికలు సిద్ధాంత చేయాలని అధికారులను ఆదేశించారు.



# చెక్‌డ్యాంలకు మహర్దశ



ఖమ్మం: జిల్లాలోని మున్నేరు, ఆకేరు, పాలేరు, వైరా నదులు సహా పలు వాగులు, వంకలపై అడ్డ కట్టలు కట్టి నీటిని నిలిపేందుకు చెక్ డ్యాంల నిర్మాణానికి నీటిపారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల రైతుల కోరిక మేరకు నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ఆయా వాగులు, వంకలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం రూ.222 కోట్ల అంచనా వ్యయంతో 40 చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలకు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల నుంచి సూత్రప్రాయంగా అనుమతి లభించటంతో సాంకేతిక అనుమతుల కోసం పూర్తిస్థాయి అంచనాలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. రెండు, మూడు రోజుల్లో సమగ్ర అంచనాలతో ప్రభుత్వ అనుమతికి పంపనున్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో 5, పాలేరులో 7, వైరాలో 9, మధిరలో 7, సత్తుపల్లి నియోజకవర్గంలో 12 చొప్పున మొత్తం 40 చెక్‌డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. ఈ చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తయితే సుమారు 5 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. దీంతోపాటు ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలం పెరుగుతుంది. తాగు, సాగు నీటి అవసరాలు తీరుతాయి. పశువులకు తాగునీరు లభిస్తుంది. మత్స్య సంపద వృద్ధి చెందుతుంది. భూమి కోతకు గురవదు. మూడేళ్ల కిందట జిల్లాకు రూ.85.53 కోట్ల వ్యయంతో 25 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయి. వీటిలో ఒకదాని నిర్మాణం కోర్టు కేసు వివాదంతో నిలిచిపోగా మిగతా 24 నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటి వరకు 16 నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి. మిగతా 8 పనులు తుది దశకు చేరుకున్నాయి. వీటికింద 6,080 ఎకరాలకు సాగునీరు అందుతుంది. మొదటి దశలో 24 చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టాం. వాటి కింద బహుళ ప్రయోజనాలు చూసిన ఆయా ప్రాంతాల రైతులు, ప్రజాప్రతినిధులు కొత్తగా నిర్మించాలని కోరుతున్నారు. దీంతో రెండో విడతలో రూ.222 కోట్ల ప్రతిపాదనలతో 40 నిర్మాణాలకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించాం. నిధులు మంజూరు కాగానే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం.

## ఆహ్లాదమని పెంచారు..

# అడ్డొస్తున్నాయని నరికారు




మెదక్ :రహదారికి ఇరువైపులా ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అట్లాంటి చెట్లకు రంపం పోటు పడింది. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్నాయని వాటిని మొదళ్ల నుంచి నరికివేస్తున్నారు. జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో రామాయంపేట రహదారిలో పలు చెట్లను తొలగించారు. మెదక్ నుంచి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి 765డిజీ మంజూరైన సంగతి విధితమే. గతేడాది నవంబరులో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. టెండర్లు పూర్తవ్వడంతో గుత్తేదారు పనులు మొదలుపెట్టే యోచనలో ఉన్నారు. ఇందులో భాగంగానే మెదక్-రామాయంపేట రహదారిలో ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. స్థానిక బోధన్ చౌరస్తా నుంచి పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు పట్టణంలోని తారకరామనగర్‌లో రోడ్డుకు ఇరువైపులా ఉన్నవాటిని, అవుసుపల్లి వద్ద యంత్రంతో తొలగించారు. దీంతో రహదారి బోసిపోతోంది. ఇక మెదక్ నుంచి రామాయంపేట పట్టణం వరకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించనున్నారు. తీగలకు అడ్డువస్తున్నాయని చేగుంట నుంచి బోనాలకు వెళ్లే మార్గంలో 65 వరకు మర్రి, రావి, వేప, గుల్‌మోహర్ తదితర చెట్లను విద్యుత్తు తీగలకు అడ్డవస్తున్నాయని ట్రాన్స్‌కోకు చెందిన గుత్తేదారు నరికివేశారు. మూడేళ్ల క్రితం అటవీ శాఖ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపుల పెద్ద ఎత్తున వివిధ రకాల మొక్కలు నాటి సంరక్షించారు. ఎదుగుతున్న తరుణంలో వాటిని తొలగించారు. తీగలు ఉంటే కొమ్మలు నరకాల్సింది పోయి చెట్లను నరికివేయటం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# పెన్షన్ పెంచకుంటే - ఓటు వెయ్యం


## - స్టిక్కర్లు ఆవిష్కరణ - కేంద్రానికి,టాప్రా హెచ్చరిక






భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): ప్రస్తుతం అమలు చేస్తున్న పెన్షన్ ను పెంచాలని, లేనిచో కేంద్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేయమని టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. కృష్ణమూర్తి హెచ్చరించారు. శనివారం స్థానిక టీచర్స్ కాలనీలో "నో ఇంక్రీజ్ ఇన్ పెన్షన్ – నో ఓట్" స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్టిక్కర్లను ఆవిష్కర చేసి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని ఆయన అన్నారు. ఓట్లకు వేము వ్యతిరేకం కాదని, కానీ మా డిమాండ్లను నెరవేర్చని ఏ ప్రభుత్వాన్నైనా ఓడిస్తామని ఆయన అన్నారు. టాప్రా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టాప్రా రాష్ట్ర కార్యదర్శి ఎం. కృష్ణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. అరుణ, జిల్లా గౌరవాధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు డి. బాల నర్సయ్య, మాటూరి బాలేశ్వర్ లు పాల్గొన్నారు.

# అనధికార కోతలు.. రైతుకు వ్యథలు



సిద్దిపేట: జిల్లాలో అనధికార విద్యుత్తు కోతలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాగుకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో యాసంగిలో రైతులు పంటలు వేశారు. తీరా అనధికారికంగా కోతలు పెడుతుండటంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. నాలుగైదు రోజులుగా సరఫరాలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రాత్రి 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అధిక లోడు కారణంగా మధ్యలో గంట, రెండు గంటలపాటు అనధికార కోతలు విధిస్తున్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార సముదాయాలకు యథావిధిగా సరఫరా చేస్తున్నారు. విద్యుత్తు సమస్యకు తోడు మొగిలి పురుగులతో పంటలకు నష్టం వాటిల్లనుందని రైతులు అంటున్నారు. జిల్లావ్యాప్తంగా 5.25 లక్షల విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 1.54 లక్షలు వ్యవసాయానివే. జిల్లాలో 3 లక్షల ఎకరాలకుపైగా వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కూరగాయలు సాగు చేశారు. రోజువారీగా 7.6 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగమవుతోంది. కొన్ని రోజులుగా వాడకం ఎక్కువైంది. వ్యవసా యం, గృహ, వ్యాపార, పరిశ్రమలకూ వినియోగం ఎక్కువ కావడంతో లోడ్ తగ్గించేందుకు అధికారులు అనధికార కోతలు విధిస్తున్నారు. మూణ్నాలుగు రోజులుగా మధ్యాహ్నం వేళ ఇబ్బందులు తప్పడం లేదు. యాసంగిలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కూరగాయ పంటలకు ప్రస్తుతం అధిక నీరు అవసరమవుతోంది. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు చివరి దశలో ఉన్నాయి. రెండ్రోజులుగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్ర వరకు కోత విధిస్తున్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బెజ్జంకి మండలంలో 7న మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 6.40 వరకు, తిరిగి రాత్రి 10 నుంచి 8వ తేదీ వేకువజామున 4 గంటల వరకు, తిరిగి ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా చేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం నాయకులు



నకిరేకల్, ఆగస్టు 12(తీన్మార్ న్యూస్): అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. శనివారం కమిటీ సభ్యులు నార్కెట్ పల్లి లోని క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం అధ్యక్షుడు తిరుగుడు మల్లికార్జున్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగిలి.నర్సింహ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు గోగు వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్ల ఆనంద్ యాదవ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల ఉపేందర్ యాదవ్ లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామన్నపేట మండలంలో కేంద్రంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి గతంలో రూ.15లక్షలు మంజూరు చేశామ ని తెలిపారు. మరికొన్ని నిధులు కావాలని కోరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.10 రోజులలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించుకందామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు కన్నె బోయిన బలరాం, దోమల సతీష్, రేఖ యాదయ్య, పోషబోయిన మల్లేశం, కన్నెబోయిన ఐలయ్య, నీల ఐలయ్య, కల్లూరి నగేష్, పోలెబోయిన నర్సింహ, ఆవుల శ్రీధర్, బెల్లి లింగస్వామి ఉన్నారు.

# కీలక నిర్మాణాలపై ప్రధాన దృష్టి!



సంగారెడ్డి:గోదావరి జలాలను జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని పొలాలకు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల నిర్మాణాలను చేపడుతోంది. గతేడాది ఫిబ్రవరి 21న సీఎం కేసీఆర్ నారాయణఖేడ్‌లో ఈ పథకాలకు శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు తాగడానికే ఇబ్బందులు పడిన ప్రాంతంలో త్వరలోనే గోదావరి జలాల సవ్వళ్లు వినిపించనున్నాయని ఆయన స్పష్టం చేశారు. రూ.4,427 కోట్ల అంచనా వ్యయంతో అందుబా టులోకి తేనున్న ఈ ఎత్తిపోతల ద్వారా నాలుగు నియోజకవర్గాలోని 3,90,417 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఇటీవల బడ్జెట్లో కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.2,650 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా రెండు ఎత్తిపోతలకూ నిధులు వస్తాయని ఆ శాఖ చీఫ్ ఇంజినీర్ అజయ్‌కుమార్ తెలిపారు. సింగూరు నుంచి నీటిని తోడి సాగుకు అందించన్నారు. ఇందులో పంప్‌హౌజ్‌ల నిర్మాణమే కీలకమని అధికారులు చెబుతున్నారు. తొలుత వీటి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడంపై దృష్టి సారిస్తున్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల కోసం జహీరాబాద్ మండలం హొతి(కె), బసవేశ్వరకు మనూరు మండలం బోరంచ వద్ద వీటిని నిర్మించనున్నారు. ప్రధాన కాలువతో పాటు పంప్‌హౌజ్‌ల పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన భూమిని సేకరించేలా నోటిఫికేషన్ ఇచ్చారు. హొతి(కె)లో 46ఎకరాలు, బోరంచ వద్ద 40 ఎకరాలు తీసుకునేలా ఈ ప్రక్రియ పూర్తి చేశారు. భూసేకరణ చట్టం– 2013 ప్రకారమే రైతులకు పరిహారం ఇస్తామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఈ రెండు చోట్ల నోటిఫికేషన్ ఇచ్చినా.. ఇంకా భూమిని సేకరించలేదు. త్వరలోనే రైతులకు పరిహారమిచ్చి సేకరిస్తామంటున్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల కోసం జహీరాబాద్ మండలం హొతి(కె), బసవేశ్వరకు మనూరు మండలం బోరంచ వద్ద వీటిని నిర్మించనున్నారు. ప్రధాన కాలువతో పాటు పంప్‌హౌజ్‌ల పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన భూమిని సేకరించేలా నోటిఫికేషన్ ఇచ్చారు. హొతి(కె)లో 46ఎకరాలు, బోరంచ వద్ద 40 ఎకరాలు తీసుకునేలాఆ వెంటనే పనులు ప్రారంభించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బసవేశ్వర ద్వారా నారాయణఖేడ్, అందోలు నియోజకవర్గాల్లో కలిపి ఎనిమిది మండలాలు, సంగమేశ్వర ద్వారా జహీరాబాద్, అందోలు, సంగారెడ్డి నియోజకవర్గాల్లోని 11 మండలాలకు లబ్ధి చేకూరనుంది. పంప్‌హౌజ్‌ల నిర్మాణాలు పూర్తయితే మండలాల వారీగా సాగునీళ్లు అందించేందుకు డిస్ట్రిబ్యూటరీ కాలువలు అవసరమవుతాయి. వీటిని తవ్వేందుకు అవసరమైన భూమిని దశలవారీగా సేకరించేలా నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జహీరాబాద్, అందోలు నియోజకవర్గాల్లో కలిపి సంగమేశ్వర కోసం 550 ఎకరాలు కావాలంటూ రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలిచ్చారు. బసవేశ్వర విషయంలో ఇంకా పూర్తి స్పష్టత ఇవ్వలేదు. నీటిపారుదల శాఖ నుంచి వచ్చే ప్రతిపాదనలకు అనుగుణంగా తాము భూసేకరణ ప్రక్రియలో ముందుకు వెళతామని ఒక రెవెన్యూ అధికారి వివరించారు. ఈ రెండు ఎత్తిపోతలకు కలిపి దాదాపు 12వేల ఎకరాల వరకు సేకరించాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

# అభివృద్ధిలో కీలకం.. నిధుల్లేక నిస్తేజం




సిద్దిపేట:మెట్లు, గదుల్లోని టైల్స్ కుంగిపోతున్నాయి. ఏడాదిగా ఇదే పరిస్థితి ఉన్నా, మరమ్మతు చేపట్టడంలేదు. ఇక్కడికి వివిధ పనుల కోసం నిత్యం 50 మంది వరకు వస్తుంటారు. వీరంతా సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు నుంచి ఐదు నెలలకోసారి పంచాయతీ సిబ్బం దికి వేతనాలు చెల్లించాల్సి వస్తోంది. నిధులు లేకపోవడంతో జిల్లాలోని అనేక పంచాయతీల్లో ఇదే దుస్థితి నెలకొంది. గ్రామాల్లో అభివృద్ధి పనులు సాఫీగా సాగాలంటే సకాలంలో నిధుల విడుదల కావాలి. అప్పుడే పనుల్లో వేగం పెరిగి ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. అయితే జిల్లా అభివృద్ధిలో కీలక భూమిక పోషించే ప్రజాపరిషత్‌లో నిధులు లేక అవస్థలు తప్పడంలేదు. సకాలంలో విడుదలవ్వకపో డంతో ప్రజాప్రతినిధులు బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. అనేక చోట్ల నిధుల కేటాయింపునకు సభ్యులు పడిగాపులు గాస్తున్నారు. జిల్లా, మండల పరిషత్‌లు ఇదే పరిస్థితితో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు ఏడాదిలో నాలుగుసార్లు విడుదలయ్యేవి. కొన్నాళ్లుగా ఈ విధానంలో మార్పు చోటు చేసుకుంది. 2022–23కు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.59 కోట్లు కేటాయించగా, ఇటీవల దాదాపు రూ.కోటి విడుదలయ్యాయి. 2020–21, 2021–22 సంవత్సరాల్లో రూ.3 కోట్లు చొప్పున కేటాయించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 50 శాతంలోపు నిధులు విడుదలైనా.. గతంతో పోల్చితే తగ్గడం గమనార్హం. 2021–22లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధి కింద రూ.4 కోట్లు కేటాయించింది. 2022–23కు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ రూ.2.50 కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. జడ్పీ పరిధిలో ఆయా నిధులతో 88 రకాల పనులు చేయొచ్చు. అయితే ఆశించిన మేర లేకపోవడంతో పలువురు మిన్నకుండిపోయారు. మరికొందరు నిర్మాణాలు మధ్యలోనే ఆపేశారు. సీనరేజ్, స్టాంపు డ్యూటీ, వినోదపు, వృత్తిపన్నుల నిధులు గత మూడేళ్లుగా పైసా విదల్చకపోవడం గమనార్హం. అప్పట్లో పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు కేటాయించే వారు. గతంలో జనాభా ప్రాతిపదికన కేటాయించేది. ఏళ్లుగా అలాంటి కేటాయింపులు లేకపోవడంతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోంది. బకాయిలు పేరుకుపోవడంతో కొత్త పనులకు ముందుకు రావడం లేదు. ఒకప్పటితో పోల్చితే జిల్లా, మండల పరిషత్‌లకు ప్రాధాన్యం తగ్గిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో మండల పరిషత్‌లకు వివిధ పద్దుల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు చేస్తోంది. ఒకప్పుడు సర్వసభ్య సమావేశాల్లో జిల్లా ప్రగతిపై చర్చిస్తూనే.. ఇంకా అవసరమైన, అత్యవసర పనులకు ప్రత్యేకంగా నిధుల కేటాయించేవారు.

# భయపెడుతున్న బోదకాలు!




ఆదిలాబాద్ :జిల్లాలో బోదకాలు చాపకింద నీరులా విస్తరిస్తోంది. వ్యాధి సోకిందని గుర్తించేలోపు ముదిరిపోయి తీవ్ర సమస్యగా మారుతోంది. జిల్లాలో ఎంపిక చేసిన పది గ్రామాల్లో ఈ నెల 7 నుంచి 10 వరకు నాలుగు రోజుల పాటు ఫైలేరియా సర్వే నిర్వహించగా ప్రాథమిక నిర్ధారణలో 23 పాజిటివ్ కేసులు నమోదు కావటం ఆందోళన కలిగిస్తోంది. సేకరించిన నమూనాలకు పూర్తిస్థాయిలో నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే ఈ సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. క్యూలెక్స్ దోమ కాటు వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. బాధితులను కుట్టిన దోమ మరొకరిని కుడితే ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. దాదాపు ఆరేళ్ల కిందట అంటే 2016లో ఈ సర్వే చేశారు. ఆ తరువాత ఇటీవల మళ్లీ చేసి పూర్తి చేశారు. మూడు శాతం బోదకాలు కేసులు నమోదైన ప్రాంతాలను ప్రభావిత ప్రాంతాలుగా గుర్తిస్తారు. ఇలా జిల్లాలోని అంకోలి పీహెచ్‌సీలో భీంసరి, శాంతినగర్‌లో ఇందిరమ్మకాలనీ, సొనాలలో ధన్నూర్(బి), బేల, సయిద్‌పూర్ పరిధిలో చప్రాల, ఉట్నూర్‌లో ఫకీర్‌గుట్ట, నేరడిగొండలో కుమారి, బజార్‌హత్నూర్‌లో పిప్పిరి, జైనథ్, తాంసిలో కప్పర్ల గ్రామాలను గుర్తించారు. మూడు శాతం కంటే ఎక్కువ కేసులు ఈ గ్రామాల్లో నమోదు కావటంతో ఆ గ్రామాల్లో ఇటీవల 300 చొప్పున మొత్తం 3 వేల రక్త నమూనాలను అధికారులు రాత్రి సమయాల్లో సర్వే చేసి సేకరించారు. వీటిల్లో 2,159 నమూనాలకు ప్రాథమిక స్థాయిలో నిర్ధారణ పరీక్షలు చేయగా 23 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దోమ కాటు వల్ల ఫైలేరియా బారిన పడ్డ వారికి ఆ ప్రభావం దాదాపు నాలుగు నుంచి అయిదేళ్ల సమయంలో కనిపిస్తుంది. అప్పటికే బోదకాలు వచ్చేయటంతో అప్పుడు చేసేదేమీ ఉండదు. లావుగా మారిన బోదకాలు వల్ల జీవితాంతం బాధపడాల్సిందే. 2016లో చేసిన సర్వేలో ఒక్క కేసు కూడా కొత్తగా నమోదు కాకపోవటంతో నివారణ చర్యలను అధికారులు చేపట్టలేదు. ప్రస్తుతం కొత్తగా కేసులు నమోదు కావటంతో ఈ వ్యాధి తీవ్రంగా విస్తరిస్తున్నట్లు గుర్తించారు. బోదకాలు సర్వేను రాత్రుల్లో మాత్రమే నిర్వహిస్తారు. రాత్రి 8 నుంచి 12 వరకు ఇటీవల పది గ్రామాల్లో అనుమానితుల నుంచి నమూనాలు సేకరించారు. దోమకాటు వల్ల ప్రభావం రాత్రుల్లో మాత్రమే ఎక్కువగా ఉండటంతో ఆ సమయంలో సేకరించిన రక్తనమూనాల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు. అనుమానితుల నుంచి సేకరించిన నమూనాలను ప్రాథమిక నిర్ధారణ మైక్రోస్కోపు ద్వారా చేస్తున్న చిత్రమిది. మైక్రోస్కోపులో ఫైలేరియా సంబంధ బ్యాక్టీరియాను గుర్తిస్తారు. ఇలా గుర్తించిన నమూనాలతో పాటు సేకరించిన మొత్తం నమూనాలు హైదరాబాద్‌లోని కేంద్ర మలేరియా ల్యాబ్‌కు తరలించి అక్కడ పూర్తి స్థాయిలో నిర్ధారణ పరీక్షలు చేస్తారు. ఈ పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ కచ్చితంగా ఉంటుందంటున్నారు వైద్యులు. ప్రస్తుతం సేకరించిన నమూనాలన్నింటిని కేంద్ర ల్యాబ్‌కు పంపిస్తాం. స్థానికంగా చేసిన నిర్ధారణ పరీక్షల్లో ఇప్పటికే 23 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. నమూనాలన్నింటికి పరీక్షలు చేస్తే పాజిటివ్ కేసులు పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి నివారణ చర్యలను ముమ్మరం చేస్తాం

# వసతులకు రుణం.. ఆరోగ్యానికి దోహదం



బెల్లంపల్లి: ప్రతి మహిళ ఇంటిలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో మానసిక, శారీరక సమస్యలతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత లోపంతో చాలా కుటుంబాల్లో మహిళలు రక్తహీనత, కీళ్ల నొప్పులు ఇతర అనారోగ్య సమస్యలతో సతమతవుతున్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రత్యేకంగా మహిళా అభివృద్ధి సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారితో ద్వార క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి సంఘాల సభ్యులకు వాష్ రుణాలు అందించాలని ప్రత్యేక ప్రణాళిక చేస్తున్నారు. మరుగుదొడ్డి నిర్వహణలో నీటి వసతి, తలుపులు లేకపోవడంతో నేటికి బహిరంగ మల మూత్ర విసర్జనలు చేస్తున్నారు. తాగునీటిని ప్లాస్టిక్ డబ్బాల్లో నిల్వ చేయడం, చెలమ నీరు తాగడం, సరైన ఖనిజ, లవణాలు లేని నీరు తాగుతున్నారు. పైపుల ద్వార కలుషితమైన నీరు శుద్ధి చేయకుండా వాడటంతో చాలా మంది పలు రోగాల బారిన పడుతున్నారు. మహిళా సంఘం సభ్యురాలై ఉండాలి. బ్యాంకు, స్త్రీనిధి సమైక్యల అంతర్గత రుణాల ద్వార రూ. 2000 నుంచి రూ. లక్ష వరకు తీసుకోవచ్చు. సభ్యులు చేయాల్సింది కేవలం సంఘం సభ్యుల తీర్మానించి మహిళా అభివృద్ధి సొసైటీ ఆప్‌లో సీఆర్‌పీ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలి. సభ్యురాలు పారిశుద్ధ్యం, తాగునీటి వసతికి రుణాలు పొందవచ్చు. ఈ సమస్యలపై అవగాహన కల్పించి రుణాల కోసం తీర్మానించిన క్షేత్రస్థాయి సిబ్బందికి ఒక్క సభ్యురాలికి రుణం అందిస్తే ప్రోత్సాహకంగా రూ. 100 చెల్లిస్తారు. ఇంటిలో నీటి వసతికి బోరు బావి ఏర్పాటు, ప్రభుత్వ కుళాయి కనెక్షన్, తాగునీటికి వాటర్ పిల్టర్లు, శుద్ధి యంత్రాలు, మరుగుదొడ్ల నిర్వహణ వర్షపు నీటిని నిల్వ చేయడం, ఇంటిలో పైపులైన్ల ఏర్పాటుకు రూ. 2000 నుంచి లక్ష వరకు రుణం పొందవచ్చు. ప్రతి మహిళ తన ఇంటిలో ఇలాంటి మౌలిక సౌకర్యాలకు ముందుగా రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మొరం.. అక్రమార్కుల పరం



నిర్మల్: విలువైన గుట్టలు మాయమవుతున్నాయి. యథేచ్ఛగా ఎర్రమట్టిని తవ్వి తరలిస్తున్నా.. అడిగేవారు కరవయ్యారు. రెవెన్యూ, గనులు, పోలీసు శాఖ అధికారులు చూస్తూ ఉండిపోతుండటం మట్టి వ్యాపారం చేస్తే అక్రమార్కులకు వరంగా మారింది. జిల్లాలో మొరం తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నా.. సిబ్బంది లేకనే ఇబ్బందులు ఉన్నాయంటూ సంబంధిత అధికారులు ప్రకటించడం పరోక్షంగా వారికి ఎలా సహకారం అందుతుందో తెలుస్తోంది. అనుమతులు లేకుండా అక్రమంగా జరిపిన తవ్వకాలతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు ప్రభుత్వానికి రూ.లక్షల్లో ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది. అక్రమ మార్గంలో ఇష్టమొచ్చిన చోట తవ్వకాలు చేస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, స్థలాలు, వాగులు, చెరువులు, కుంటలు ఇలా దేన్ని వదలట్లేదు. పట్టపగలే దర్జాగా దందా చేస్తూ తమ జేబులు నింపుకొంటున్నారు. ఒక్కో వెంచర్‌లో వందలాది టిప్పర్ ట్రిప్పుల మొరం వేస్తున్నారు. లేఅవుట్లు నల్లరేగడి భూముల్లో ఏర్పాటు చేస్తుండటంతో కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు స్థిరాస్తి వ్యాపారులు రహదారుల నిర్మాణం, స్థలాల ఎత్తు పెంచడానికి మొరంతో నింపుతున్నారు. నిర్మల్ శివారులోని అసైన్డ్ భూముల్లో నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ సెలవు, ఆదివారాల్లో అధికారులు ఉండవని భావించి పట్టపగలు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్దమొత్తంలో మొరం తీసుకెళు_న్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని వైఎస్సాఆర్‌నగర్, విశ్వనాథ్‌పేట్, బంగల్‌పేట్ మహాలక్ష్మి ప్రాంతాల్లోని గుట్టలను కరగగొట్టి నిత్యం వందలాది టిప్పర్లలో అక్రమంగా తరలిస్తున్నారు. దిలావర్‌పూర్ మండలం కాల్వ, కాల్వ తాండ సమీపంలో ఉన్న గుట్టను మెల్లమెల్లగా తొలిచేస్తున్నారు. లక్ష్మణచాంద మండలం వడ్యాల్, నిర్మల్ మండలం రత్నాపూర్–కాండ్లి సమీపంలో, సోన్ మండలం బొప్పారం గ్రామాల దగ్గరున్న గుట్టలను తవ్వేస్తున్నారు. భైంసా పట్టణానికి కొద్ది దూరంలో ఉన్న గుట్ట నుంచి మొరం తీసుకెళ్లడంతో ఆ ప్రాంతం మైదానంగా మారుతోంది. తానూరు మండలంలోని భోసి, హవర్గా, బాలాజీ గుట్ట, బోంద్రట్, తదితర ప్రాంతాల్లోని గుట్టల నుంచి మొరం తరలింపు జరుగుతుంది. లక్ష్మణచాంద మండలం వడ్యాల్, వడ్యాల్‌తండా, నిర్మల్ మండలం రత్నాపూర్–కాండ్లీ గ్రామాలను ఆనుకొని ఉన్న ఈ గుట్ట ప్రాంతాన్ని మొరం తరలించేందుకు వాడుకుంటున్నారు. ఇక్కడి నుంచి కొన్ని రోజుల నుంచి ఆర్నెళ్ల నుంచి నిత్యం వంద టిప్పర్లలో (పది టైర్లతో ఉన్న టిప్పర్) మొరం తరలిపోతోంది. ఒక్కోదాంట్లో సుమారు 7.50 క్యూబిక్ మీటర్ల మొరం తీసుకెళ్లొచ్చు. ఒక్కో క్యూబిక్ మీటరు మట్టికి రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ. 30 చెల్లించాలి. రోజుకు సగటున వంద ట్రాక్టర్లలో 750 క్యూబిక్ మీటర్ల మట్టి తరలిపోతుంది.

# పేరుకే హైటెక్ 'సిటీ'.. చుట్టూ సమస్యలే గతి



మంచిర్యాల:హైటెక్‌సిటీలో ఏర్పాటు చేసిన రెండు వెంచర్లలో లేఔట్ నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులు చేయకుండానే ప్రజాప్రతినిధులు, అధికారులు మామూళ్లు తీసుకొని అనుమతులు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ వెంచర్ యజమానులు నాసిరకం పనులు చేయడంతో అనతికాలంలో రహదారులు ధ్వంసమయ్యాయి. అక్కడ ఎక్కువ బహుళ అంతస్తు భవనాలు నిర్మించారు. దాదాపు 1,100 కుటుంబాలు నివసిస్తున్నారు. హైటెక్‌సిటీలో భూగర్భ మురుగు కాలువలు చాలా చోట్ల లీకేజీ అయి దుర్వాసన వస్తోంది. మొదటి వెంచర్ యజమానులు ఆ కాలనీ చివరలో ఒకటే సామూహిక సెప్టిక్ ట్యాంక్ నిర్మించారు. ఆ పైప్‌లైన్లలో మురుగు నిండుకోని వృథా నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు రెండో వెంచర్‌కు కూడా అదే సెప్టిక్ ట్యాంక్ కనెక్షన్ ఇవ్వడానికి యజమానులు ప్రణాళిక రూపొందించినట్టు తెలిసింది. హైటెక్‌సిటీ పక్కనే ఉన్న పురాతన రాముని చెరువులో మురుగునీరు చేరి దుర్వాసన వస్తోంది. ఆ మురుగునీటిని శుభ్రం చేసి, అక్కడ పార్కు సుందరీకరణ కోసం రూ.3.50 కోట్లు కేటాయించారు. ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయి. హైటెక్‌సిటీలోని ఏషియన్ టవర్ వద్ద రూ.50 లక్షలతో చేపట్టిన పార్కు, మరో 80 లక్షలతో నిర్మిస్తున్న క్రీడా మైదానం పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయించాల్సి ఉంది. గతంలో పురపాలక సంఘం పరంగా కొన్ని అభివృద్ధి పనులు చేశారు. టెండర్లు నిర్వహించిన మరో రూ.30 లక్షలతో చేయాల్సిన అభివృద్ధి పనులను గుత్తేదారులతో వెంటనే పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. హైటెక్‌సిటీలో ఎటు చూసినా అందమైన భవనాలు కనిపిస్తాయి. ఆ కాలనీలో రహదారులు గుంతలు పడి, కంకర తేలి అధ్వానంగా ఉన్నాయి.

# మండుటెండల్లోనూ పరుగులు పెడుతున్న జల సిరులు



నిజామాబాద్ : ఒకప్పుడు బోసిపోయిన చెరువుల కింద ఆయకట్టు ఇప్పుడు పచ్చని కోక చుట్టుకున్నట్లు కనిపిస్తున్నది. యాసంగిలో సమృద్ధిగా నీటి నిల్వ ఉండడంతో రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో అమలైన మిషన్ కాకతీయ పథకం ఇప్పటికీ మంచి ఫలితాలను అందిస్తున్నది. కాలువల ఆధునీకరణ, తూముల రిపేర్లు, చెరువుల్లో పూడికతీతతో వానాకాలంలో నిల్వ అయిన జలాలు యాసంగిలో పంటల సాగునీటి అవసరాన్ని తీరుస్తున్నాయి. తద్వారా చెరువుల కింద ఆయకట్టు 60 నుంచి 90శాతానికి పెరిగినట్లు జలవనరుల శాఖ లెక్కలు చెబుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో 1200 చెరువులున్నాయి. వీటి పరిధిలో యాసంగిలో ఒకప్పుడు 40 వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందేది. ఇప్పుడేమో సాగు విస్తీర్ణం రెట్టింపు అయ్యింది. 1.11 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతుండడం మిషన్ కాకతీయ పథకం గొప్పదనానికి నిదర్శనం. కామారెడ్డి జిల్లాలోనూ చెరువుల కింద ఆయకట్టు భారీగా పెరిగింది. మిషన్ కాకతీయ పనుల సమయంలో పూడిక మట్టిని వినియోగించుకున్న రైతుల భూముల్లో పంటల దిగుబడి సైతం భారీగా వస్తున్నది. సమైక్యాంధ్ర పాలకుల నిర్లక్ష్యానికి తెలంగాణ రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా నీటి వనరులు పూర్తిగా దెబ్బతిన్నాయి. సరైన కాలువలు లేక వర్షపు నీరు వృథాగా పోయేది. సామర్థ్యం ఉన్నప్పటికీ చెరువుల్లోకి వరద నీరు చేరే పరిస్థితి ఉండేది కాదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన మిషన్ కాకతీయ పథకంతో అనేక చెరువులకు కొత్త కళ వచ్చింది. పునరుద్ధరణ, శాశ్వత మరమ్మతు పనులతో ఇప్పుడు ఎక్కడ చూసినా తటాకాల్లో పుష్కలంగా నీళ్లు నిల్వ ఉన్నాయి. వాటి ద్వారా ఉమ్మడి జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. కామారెడ్డి జిల్లా ఉమ్మడి రాష్ట్రంలో కరువు ప్రాంతంగా ముద్ర పడింది. కానీ 'కాకతీయ' ఫలితంగా ఇప్పుడు పంటల ఉత్పత్తిలో మిగతా జిల్లాలతో పోటీ పడుతుండటం విశేషం. జిల్లా వ్యాప్తంగా 1,954 చెరువులు, కుంటలున్నాయి. వీటి ద్వారా 97,881 ఎకరాల ఆయకట్టుకు ప్రాణం పోసినట్లు అయ్యింది. 100 ఎకరాలకు పైబడిన 194 చెరువుల పరిధిలో 46,338 ఎకరాలు, 100 ఎకరాల్లోపు ఆయకట్టు సామర్థ్యం కలిగిన 1,056 చెరువుల్లో 39,803 ఎకరాలు సాగవుతున్నాయి. 721 కుంటలు, చిన్నపాటి నీటి వనరుల కింద 12,400 ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. మిషన్ కాకతీయ పథకం ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. చెరువుల కింద ఆయకట్టు పెరిగిందన్న విషయం అక్షర సత్యం. గతంతో పోలిస్తే చెరువుల ఆయకట్టు కింద పెరిగిన సాగు విస్తీర్ణమే 'మిషన్' విజయవంతానికి నిదర్శనం. నిజామాబాద్ జిల్లాలో నాలుగు విడుతల్లో వందలాది చెరువులకు పూర్వవైభవం వచ్చింది. ప్రధానంగా చెరువుల్లో నీటి నిల్వ మూలంగా భూగర్భ జలాలు సైతం పెరుగుతుండడం శుభ పరిణామం.

## జగిత్యాల జిల్లాలో దొంగల బీభత్సం..

# నాలుగు ఆలయాల్లో చోరీ





జగిత్యాల : జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకేరోజు నాలుగు ఆలయాల్లో చోరీలకు పాల్పడడం కలకలం సృష్టిస్తోంది. రాయపట్నం గ్రామాల్లోని రెండు ఆలయాలతో పాటు, జగిత్యాల రూరల్ మండలంలోని పలాస పొలస్తీశ్వర ఆలయం, కొండగట్టు ఆలయాల్లోదొంగలు చోరీలకు పాల్పడ్డారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో సుమారు 12 రకాల వస్తువులు 37 కిలోల 700 గ్రాముల వెండి వస్తువులు దొంగతనం జరిగినట్లు ఆలయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. సమాచారం తెలుసుకున్న మల్యాల పోలీసులు ఆలయంలోకి కేసు నమోదు చేసి ఆలయాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, ఐటీకోర్, సాంకేతిక సిబ్బంది సహాయంతో నిందితుల ఆధారాల కోసం అన్వేషణ ప్రారంభించారు. ఆలయాల్లో జరిగిన చోరీలపై జగిత్యాల డీఎస్పీ రత్నాపురం ప్రకాశ్ మాట్లాడుతూ కొండగట్టు అంజన్న ఆలయంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు భక్తుల ముసుగులో వచ్చి ఆలయంలోకి చొరబడి దొంగతనాన్ని చేశారన్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా అందులో ఉన్న వ్యక్తుల సంఖ్యను ఆధారం చేసుకుని ముగ్గురు వ్యక్తులుగా ఉన్నట్లు భావిస్తున్నామని వెల్లడించారు. లభించిన ఆధారాల ప్రకారం జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు నలుగురు సీఐలు, 15 మంది ఎస్ఐల ఆధ్వర్యంలో 10 ప్రత్యేక బృందాలుగా విడిపోయి సాధ్యమైనంత త్వరగా కేసును ఛేదిస్తామన్నారు. ప్రధానంగా దొంగిలించిన వస్తువులలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు వెండి సెటార్లు దొంగిలించారని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ఒక గొడుగు, రామ రక్ష, రెండు షటారిలు, ఒక కిరీటం, స్వామి వారి కవచం, స్వామివారి ప్రధానాలయంలో గోడలకు అమర్చిన వెండి తాపడాలు, మకర తోరణంను తొలగించి దొంగిలించారన్నారు. ఇప్పటివరకు ఉన్న ఆధారాల ఆధారంగా కొండగట్టు గుట్టల్లో వెండి తాపడానికి సంబంధించిన బీడింగ్ లభ్యమవడంతో పాటు మకర తోరణానికి అమర్చే ప్లైవుడ్ ఫ్రేమ్ లభించిందని వివరించారు. సంతలోని లొద్ది సమీపంలో మంకీ క్యాప్ లభ్యమైనట్లు సమాచారం ఉందన్నారు.

# 3 నెలల్లోనే 3 రెట్ల ఆదాయం.. ఈ పంటలతో లాభాలు గడిస్తున్న మాక్లూర్ రైతన్నలు



మాక్లూర్, ఫిబ్రవరి 23: మాక్లూర్ మండలంతోపాటు మాదాపూర్ గ్రామానికి చెందిన రైతులు మార్కెట్‌లో డిమాండ్ మేరకు పూల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. వివిధ కాలాల్లో వచ్చే శుభకార్యాలను దృష్టిలో పెట్టుకొని పంటలు చేతికందేలా సాగుచేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. అందులో భాగంగానే బంతిపూలు, గలాండా, చాందినీ పూల తోటల పెంపకంపై ఆసక్తి చూపుతు న్నారు మాదాపూర్ గ్రామానికి చెందిన యువ రైతులు శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్. రకరకాల పూలతోటలను సాగు చేస్తుండగా మాదాపూర్, గుత్ప,రామచంద్రాపల్లి గ్రామాలకు చెందిన మరికొందరు రైతులు బంతిపూల తోటలను సాగుచేస్తున్నారు. తక్కువ నీటి వినియోగంతోపాటు అనుకూలంగా లేని ఎర్రమట్టి నేలల్లో ఆరుతడి పంటలు పండిస్తూనే బంతిపూల తోటలను పెంచుతూ అధిక లాభాలను పొందవచ్చనే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. తన వ్యవసాయ భూమి పావు ఎకరంలో గలాండా పూలు సాగుచేస్తూ జిల్లా కేంద్రానికి పంపుతున్నాడు శ్రీకాంత్. మహారాష్ట్రలోని నాందెడ్, ముఖ్డెడ్, కర్ణాటక, బెంగుళూర్, ఆంధ్రాలోని మదనపల్లి నుంచి గలాండా, చాందీని నారు తీసుకవచ్చి తోటలను పెంచుతున్నారు. అర ఎకరానికి రూ.20వేలతో నారు, దుక్కి, కూలీలకు ఖర్చు అవుతాయన్నారు. నారు వేసిన అనంతరం 2నెలలపాటు మొక్కలు పెరిగే వరకు మాత్రమే జాగ్రత్త తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. అనంతరం మూడు నెలల్లో పూలు కోతకు వస్తాయని, నీటి పారకం ఎక్కువ మొత్తంలో ఉండకపోగా, గాలి, వర్షం, వేడి, వాతావరణ పరిస్థితులను తట్టుకోనే పంట ఇదొక్కటే కావడం విశేషం. బంతి వారానికోసారి, చాందినీ రెండు వారాలకు 3సార్లు, షిర్డీ బంతి, బంతి వారానికి రెండుసార్లు కోతకు వస్తాయి. గలాండ ,చాందీని కిలోకు రూ.50–60 ధర పలుకుతుంది. నల్లరేగడి నేలల్లో సైతం పూలు సాగు చేయవచ్చు. చేస్తే చాలు. మార్కెట్లో ధరను బట్టి రోజుకు వెయ్యి నుంచి రూ.1500 వరకు ఆదాయం వస్తుంది. పండుగల సమయంలో ఆదాయం రెట్టింపు వచ్చే అవకాశం ఉంటుంది. ఎకరానికి 40వేలు ఖర్చు చేస్తే లక్షకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. పూలకు సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. ఒకసారి సాగు చేస్తే కోత పూర్తి అయ్యేంత వరకు ఇబ్బందులుండవు. పూలు కోసేందుకు కూలీలు దొరికితే చాలు. రసాయన మందుల వాడకం ఉండదు. నీటి అవసరం అంతకన్నా తక్కువ. చాలా సార్లు నేను సాగు చేసే పూల తోటలను వ్యవసాయాధికారులు చూసి ఇతర మండలాలకు రైతులకు చూపించారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కొడిమ్యాల : పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. మండలంలోని నమిలికొండ గ్రామంలో 8 లక్షల రూపాయలతో నిర్మించు సీసీ రోడ్డుకు, శ్రీరాములపల్లిలో 6లక్షల రూపాయలు, అప్పారావుపేటలో 18లక్షల రూపాయలతో నిర్మించు సీసీరోడ్లకు, తిప్పయ్యపల్లిలో 20లక్షలు, సీసీ రోడ్లు, తిప్పయ్యపల్లి, అప్పారావుపేట 20లక్షల రూపాయలతో నిర్మించు గ్రామ పంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె అభివృద్ధికి నిరంతరం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడన్నారు. మండలంలోని అప్పారావుపేట గ్రామంలో దళితబంధు యూనిట్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామాలలో పచ్చదనం కోసం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తాగు నీటికి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పథకం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణారావు, కొడిమ్యాల, పూడూర్ సింగిల్ విండోల చైర్మనులు రాజనర్సింగరావు, రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, వివిద గ్రామాల సర్పంచులు, అనితనరేష్, లతమల్లేశంయాదవ్, శ్రీనివాసరెడ్డి, మల్లేశంముదిరాజు, ఎంపీడీవో పద్మజరాణి, ఎంపీటీసీలు సిందుమహేందర్‌గౌడ్, సుజాతశోభన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, మహేష్, ప్రభుదాస్, రాజుకుమార్, రమేష్ పాల్గొన్నారు.

# మొక్కజొన్నలో 'మొగిలి' సమస్య..



## పురుగులతో పంటలకు తీవ్ర నష్టం..

**హైదరాబాద్, :** తెలంగాణలో సాగవుతున్న పంటలు చాలావరకు వైరస్, పురుగుల బారిన పడుతున్నాయి. తెగుళ్లు, పురుగుల సమస్యతో అన్నదాతలు అతలాకుతలం అవుతుండగా తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని మిర్చి తోటలపై కొత్త రకం వైరస్ దాడి చేయడంతో సగానికి పైగా తోటలను రైతులు మధ్యలోనే తీసివేశారు. ఇదే నేపథ్యంలో ప్రస్తుతం యాసంగి సీజన్‌లో సాగవుతున్న పలు పంటలకు తెగుళ్లు, వైరస్‌లు సోకుతున్నాయి. దీంతో యాసంగిలో సాగవుతున్న పంటలకూ ఈ బెడద తప్పేటట్టు లేదు. ఇందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో వరి తరువాత రెండో స్థానంలో సాగవుతున్న మొక్క జొన్నలో మొగిలి సమస్య ఏర్పడుతుంది. అయితే ఇది లద్దె పురుగు కారణంగా వస్తుందని భావిస్తున్నా.. నివారణకు ఎన్ని రకాల మందులు వినియోగించినా ఫలితం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో సమస్యను అరికట్టేందుకు రైతులు విరివిగా పురుగు మందులను పిచికారీ చేస్తున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది.

పురుగుతో మొక్క పెరుగుదలపై ప్రభావం..: మొక్కజొన్నలో ప్రస్తుతం ఆశించిన పురుగులతో మొక్క పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు అంటున్నారు. అసలు ఈ సమస్య ఏ రకమైన పురుగు వలన వస్తుందనేది కూడా అంతుచిక్కడంలేదని, దీని నివారణకు ఎన్ని రకాల మందులు వినియోగించినా ఫలితం రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఈసారి వరిని తగ్గించి ఇతర పంటలు వేయమనడంతో ఈసారి మొక్కజొన్నను గరిష్టంగా సాగుచేస్తుండగా ఆశిస్తున్న పురుగులతో ఈసారి నష్టమం ఏర్పడుతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి లద్దె పురుగు వలన ఈ సమస్య వస్తుందని రైతులు భావిస్తున్నారు. అయితే దీని వలన మొక్క ఏపుగా పెరగ కుండా ఉండ డంతో పాటు పెరుగుతున్న మొక్క యొక్క ఆకులను మధ్య నుంచి కట్ చేస్తుంది. ఇది మొగిలిని ఎదగకుండా చేయడంతో దీని ప్రభావం మొక్క పెరుగుదలపై పడుతోంది. దీని నివారణ కోసం మొక్కలోని మొగిలి ఎదిగే స్థానంలో మొక్క మొక్కకు మందులను వేస్తున్నారు. అయినా నివారణ కాకపోగా అసలు మొక్క ఆశించిన మేర ఎదగకపోవడం గమనార్హం. ప్రధానంగా మొక్క జొన్న మొక్కలకు కాండం ఏపుగా వస్తేనే దిగుబడి ఆశించిన మేర వస్తుంది. కానీ ప్రస్తుతం మొగిలి సమస్య ఏర్పడడంతో ఇబ్బందులు తప్పవని రైతులు అంటున్నారు.

# ఇలా బాధపడేవారు.. అలా నిద్రిస్తే చనిపోయే ప్రమాదం ఉంది..



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కావాల్సినంత నిద్ర ఉండాలి.. నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డాక్టర్లు చెబుతుంటారు. సరైన నిద్ర ఉంటేనే రోజంతా ఆరోగ్యంగా ఉంటారని పెద్దలు కూడా అంటారు. రోజుకు కంటికి సరిపడ నిద్ర ఉంటే మెదడుకు ప్రశాంతత ఉండడమే కాకుండా.. అనారోగ్య సమస్యలు దరిచేరవు.. అయితే కొంతమంది ఇష్టమున్నట్టు నిద్ర పోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, చనిపోయే ప్రమాదమూ ఉంటుందంటున్నారు వైద్య నిపుణులు.. చాలామంది తమ ఇష్టమున్నట్టు నిద్రపోతుంటారు. కానీ, నిజానికి ఎడమ చేతిని తలకింద దిండుగా పెట్టి ఎడమవైపు పడుకోవడం ఆరోగ్యానికి మంచిది. అలాగే ఎడమవైపు పడుకోవడం వల్ల ఎక్కువ సేపు నిద్రించడమే కాకుండా.. ఆరోగ్యంగా ఉంటారు. అయితే.. చాలామందికి బోర్లా పడుకునే అలవాటు కూడా ఉంటుంది. అలా పడుకోవడం వల్ల వెంటనే నిద్ర పడుతుందని కొందరి నమ్మకం. కానీ,అలా నిద్రించడం చాలా ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. మూర్ఛ వ్యాధితో బాధపడేవారు నిద్రించే సమయంలో బోర్లా పడుకోవద్దంటున్నారు డాక్టర్లు. అలా పడుకోవడం వల్ల చనిపోయే చాన్సెస్ ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. పలు అధ్యయనాలు ఇదే స్పష్టం చేస్తున్నాయంటున్నారు. పిల్లల్లో చాలా మంది బోర్ల పడుకోవడం వల్ల మరణాలు సంభవించినట్లు పలు ఆధారాలున్నాయని వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50మిలియన్ల మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. ఇల్లినాయిస్‌లోని చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జేమ్స్ టావో తెలిపిన వివరాల ప్రకారం.. అనియంత్రిత మూర్ఛ ఉన్న వారిలో మరణం అనేది సాధారణంగా నిద్ర పోతున్నప్పుడే సంభవిస్తుంది. ఈ పరిశోధన కోసం 253 మంది వ్యాధిగ్రస్తులపై పరిశోధన చేశారు. ఈ అధ్యయనం ప్రకారం.. 73 శాతం మంది మూర్ఛ వ్యాధిగ్రస్తులు బోర్లా పడుకోవడం వల్ల చనిపోయినట్టు ఆ అధ్యయనాలు తెలిపాయి.

# నా గురించి ఏమనుకుంటున్నారు.. కేసీఆర్ కొత్త సర్వే!?




**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గత కొద్దిరోజులుగా మళ్లీ తనదైన శైలిలో కామెంట్లు విశ్లేషణలు విమర్శలు చేస్తూ పెద్ద ఎత్తున వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా కేంద్ర ప్రభుత్వం బీజేపీపై నిప్పులు చెరుగుతూ ప్రజల్లో కేంద్రం అన్యాయం చేస్తుందని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ విషయంలో క్షేత్రస్థాయిలో తమ పార్టీ కార్యకర్తలపై ఆందోళనలు చేయిస్తున్నారు. దీంతోపాటుగా రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంతో పాటు దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు కేంద్రం స్థాయిలో అవినీతి జరుగుతుంది అంటూ తూర్పారపడుతున్నారు గులాబీ బాస్ కేసీఆర్. అయితే ఈ కామెంట్ల ఎపిసోడ్ ఫలితాలు ఎలా ఉన్నాయో సర్వే ద్వారా తెలుసుకునేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారట. టీఆర్ఎస్ పార్టీకి చెందిన బహిరంగ సభల్లో మరోవైపు ప్రగతి భవన్ వేదిక పెడుతున్న మీడియా సమావేశాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై కేసీఆర్ విరుచుకుపడుతున్నారు. హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్లో చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో సమతామూర్తి కేంద్రంలో నెలకొల్పిన శ్రీరామానుజచార్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఆవిష్కరించారు. అయితే ఈ విగ్రహావిష్కరణకు వచ్చిన ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ స్వాగతం పలకలేదు. మరోవైపు రాహుల్ గాంధీకి బాసటగా నిలుస్తున్నారు. మోడీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి మద్దతుగా మాట్లాడుతున్న మాటలు సహజంగానే చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ చర్చను కేవలం ప్రజల వరకే పరిమితం చేయడమే కాకుండా వాటి తాలుకు ప్రయోజనం గురించి సైతం కేసీఆర్ అంచనా వేసుకుంటున్నారట. ఇందులో భాగంగా దేశంలోనే ప్రముఖ సంస్థతో కేసీఆర్ డిటెయిల్గా సర్వే చేయిస్తున్నారని సమాచారం. తెలంగాణ వ్యాప్తంగా ఈ టీమ్ వారం రోజులపాటు పర్యటించి ప్రజల నాడిపై సర్వే చేయనున్నారు. పార్లమెంట్ లో మోడీ రాష్ట్ర విభజన పై మాట్లాడిన మాటలపై ప్రజలుఎలా రియాక్ట్ అవుతున్నారు. బీజేపీని టార్గెట్ చెయ్యడాన్నీ జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు? టీఆర్ఎస్ గ్రాఫ్ ఎలా ఉంది?తెలంగాణ సెంటిమెంట్ ఏ స్థాయిలో ఉంది..ఇలాంటి అంశాలపై సర్వే చేసి ఆరిపోర్ట్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇవ్వబోతున్నట్టుగా తెలుస్తోంది. తర్వాత కేసీఆర్ వ్యూహం ఉండనున్నట్లు చెప్తున్నారు. మొత్తంగా తానే ఆయా అంశాలపై స్పందించి తానే విశ్లేషించుకొని తానే కొత్త గేమ్ ప్లాన్ రూపొందించే ఎత్తుగడకు కేసీఆర్ ప్రణాళికలు రచిస్తున్నారని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు.

# పూర్వ వైభవం కోసం..

ప్రభుత్వ రంగంలోని ఎయిరిండియా ను 69 సంవత్సరాల తర్వాత మళ్ళీ టాటా సన్స్ సంస్థకు కేంద్రం అప్పగించింది. ఎయిరిండియా గడిచిన కొన్ని సంవత్సరాలుగా నష్టాలతో నడుస్తోంది. యూపీఏ హయాంలోనే ఎయిర్‌లైన్స్‌ని ఎయిరిండియాలో విలీనం చేసి ఒకే సంస్థగా నడుపుతున్నారు. అయితే, ఈ సంస్థ నష్టాల ఊబిలో కూరుకుని పోవడం వల్ల వంద శాతం వాటాలను ప్రైవేట్ సంస్థకు అప్పగించడం మినహా గత్యంతరం లేదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. టాటాగ్రూపు టాటా ఎయిర్ లైన్స్‌ని 1938లో ప్రారంభించింది. 1953లో దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మళ్ళీ టాటా సంస్థకే ఎయిరిండియాను అప్పగించడం చరిత్రలో కీలక ఘట్టం. అప్పుడు ఎలాంటి ఉద్వేగ సన్నివేశాలు చోటు చేసుకున్నాయో ఇప్పుడూ అలాంటి సన్నివేశాలే చొటు చేసుకున్నట్టు ఆ సంస్థతో అనుబంధం ఉన్న వారు తెలియజేశారు. టాటా గ్రూపు అనుబంధ సంస్థ ట్యాలెస్ గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన వేలంలో ఎయిర్ ఇండియాను 18వేల కోట్ల రూపాయిలకు సొంతం చేసుకుంది. 2,700 కోట్ల రూపాయిలు నగదు రూపంలో చెల్లించింది. మిగిలిన సొమ్మును రుణాల రూపంలో చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. దేశంలో టాటా గ్రూపు వైమానిక రంగంలో నెలకొల్పిన రికార్డులు అపూర్వమైన. అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్టుగా టాటా ఎయిర్‌లైన్ విమాన సర్వీసులను నడిపింది. ఇప్పుడు మళ్ళీ పూర్వ వైభవాన్నితెచ్చేందుకే ఈ సంస్థను టేకోవర్ చేసినట్టు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తెలియజేశారు. ఈ సంస్థ నిర్వహణను రతన్ టాటా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారనీ, ఈ సందర్భంగా ఉద్యోగులు, పైలట్లు, అధికారులందరికీ ప్రత్యేక సందేశం ఇచ్చారనీ ప్రయాణీకులకు సంతృప్తికరమైన టాటా కంపెనీ వ్యవస్థాపకుడు జేఆర్‌డీటా టా 1938లో సింగిల్ ఇంజన్ విమానాన్ని ప్రస్తుతం పాక్‌లో ఉన్న కరాచీ నుంచి ముంబాయికి తానే స్వయంగా నడిపారు.


# రాజ్యాంగపై చర్చ చేయకుండా బిజెపి కుట్రలు

### దమ్ముంటే అసమానతలపై చర్చించాలి
### కేంద్రం పాలనా తీరుపైనా చర్చించాలి
### యాదాద్రి అభివృద్ధికి సంకల్పం పూర్వజన్మ సుకృతం

యాదాద్రి భువనగిరి, : కెసిఆర్ లేవనెత్తిన రాజ్యాంగ ఆకాంక్షలపై చర్చచేయాలే తప్ప బిజెపి నేతలు అతిగా విమర్శిస్తూ సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. కేవలం మోడీని, ఆయన పాలనను మెచ్చుకోవడం తప్ప బిజెపి నేతలకు మరో విషయం తెలియదన్నారు. మోడీ పాలనే సరిగా ఉంటే గ్యాస్, డీజిల్ ధరలు ఎందదుకు పెరుగుతాయని,చేనేత రంగం ఎందుకు ఆగమై పోతుందని అన్నారు. జీఎస్టీతో పన్నులు బాదడం తప్ప మోడీ సాధించిన ఘనత ఏంటో చెప్పాలన్నారు. సిఎం కెసిఆర్‌లా విద్యుత్,నీటి సంస్కరణలు తీసుకుని రాగలరా అని ఆమె బిజెపి నేతలకు సవాల్ చేశారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు యాదాద్రికి సంపూర్ణంగా ఉన్నాయని, ఆయన సహకారంతో ఈ కొత్త జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. యాదాద్రి ఆలయం పునర్నిర్మాణంతో ఈ ప్రాంతం అంతర్జాతీయ ఖ్యాతి దక్కుతుందని అన్నారు. ఇప్పటికే పనులు శరవేంగగా పూర్తి కావస్తున్నాయి, ప్రారంభోత్సవానికి సకలం సిద్దంగా ఉందని అన్నారు. ఓ వైపు జిల్లా ఏర్పాటు,మరోవైపు యాదాద్రి ఆలయ అభివృద్ధి అన్నది తమ పూర్వజన్మ సుకృతమన్నారు. ఇది సిఎంగా కెసిఆర్ తమకిచ్చిన వరంగానే భావిస్తున్నామని అన్నారు. కెసిఆర్ లేకుంటే ఇవి జరిగేవికావన్నారు. పరిపాలన సౌలభ్యత, ప్రజల అవసరాల కోసమే కొత్త జిల్లాలు మండలాలు ఏర్పాటు జరిగిందన్నారు. ప్రజలకు పూర్తి సౌకర్యాలు అందుబాటులో ఉండేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన జిల్లాలు, డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పుడు కొత్త కార్యాలయాలు కూడా అందుబాటులోకి వచ్చేలా శంకుస్థాపనలుచేసుకున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన జిల్లాల విభజనతో ప్రజల చెంతకు పాలన వచ్చిందని ఎమ్మెల్యే కొనియాడారు. జిల్లాల ఏర్పాటు తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని ఆమె అభివర్ణించారు. ఉద్యమ నాయకుడే సీఎం కావడంతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిల్చిందన్నారు.

ఒకపక్క ఉద్యమానికి రూపకల్పన చేస్తూనే సాధించుకున్న రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించారన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అనుభవం లేని మంత్రులు, ఎమ్మెల్యేలతో రాష్ట్రం అభివృద్ధి చెందదని అవాకులు చెవాకులు పేలిన ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యేలా సీఎం పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం కేవలం అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగటాన నిలిపాని పేర్కొన్నారు.

# ఐటీ సంస్థలు వర్క్ ఫ్రం హోం కు ముగింపు పలికినట్లేనా?




**హైదరాబాద్, :** గత రెండున్నరేళ్లుగా కరోనా మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోంది. ఈ నేపథ్యంలోనే చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వడానికి మొగ్గు చూపాయి. కేవలం అత్యవసర సేవలు ఉండే కంపెనీలు తప్ప మిగతావన్నీ సాధ్యమైన మేరకు ఇంటి నుంచి పని చేయడానికి వీలు కల్పించాయి. సుమారుగా మన దేశంలో కరోనా అడుగు పెట్టిన నాటి నుంచి కూడా కంపెనీలు వర్క్ ఫ్రం హోమ్ ఆప్షన్ బెస్ట్ గా దానినే ఫాలో అవుతూ వచ్చాయి. అన్నీ రంగాల మాట అలా ఉంచితే ముఖ్యంగా ఐటీ రంగంలో ఉండే ఉద్యోగులకు ఆయా కంపెనీలు వర్క్ ఫ్రం హోం ఇవ్వడంతో పాటు అందుకు తగిన సౌకర్యాలను కూడా కల్పించాయి. ఇదే దారిలో దేశీయంగా ఉన్న అనేక స్టార్టప్ కంపెనీలు ఇతర సంస్థలు నడిచాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం హైదరాబాద్ లో ఉండే చాలా స్టార్టప్ కంపెనీలు ఇతర ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీస్ నుంచి పని చేయించే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఉన్న ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రప్పించాలని చూస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఇటీవల తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు పెట్టిన మీడియా సమావేశమే. రాష్ట్రంలో కొవిడ్ మూడవ వేవ్ ముగిసిందని ఆ సమావేశంలో ఆయన చెప్పుకొచ్చారు. అదేరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం వర్క్ ఫ్రం హోం చేస్తున్న ఉద్యోగులను ఆయా కంపెనీలు తిరిగి ఆఫీసులకు పిలవాలి అనుకుంటే పిలవచ్చని ఆయన సూచించారు. దీంతో ఇప్పటి వరకు వర్క్ ఫ్రం హోంతో పని కానిస్తున్న ఐటీ కంపెనీలు తిరిగి కంపెనీ నుంచి పని చేసే విధానానికి తెరపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ ఉద్యోగులను ఆఫీసులు పిలవడం రిస్క్ తో కూడు కున్నది అయినా కానీ ఇందుకు తగిన జాగ్రత్తలు కూడా ఆయా కంపెనీలు పాటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కరోనా మహమ్మారి దేశంలో విలయ తాండవం చేసినప్పుడు అనేక కంపెనీలకు వర్క్ ఫ్రం హోం బెస్ట్ ఆప్షన్ గా కనిపించింది. దీంతో అనేక కంపెనీలు ఇందుకు తగ్గట్టుగా పని విధానాన్ని మార్చుకున్నాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. దేశంలో పాజిటివిటీ రేటు కూడా బాగా తగ్గింది. ఇంకా తెలంగాణలో అయితే భారీగా పడిపోయింది. దీంతో ఉద్యోగులను ఆఫీస్ నుంచి పనిచేయించడానికి కంపెనీలు ఆలోచనలు చేస్తున్నాయి. ఇప్పటికే హైబ్రిడ్ విధానాన్ని పాటిస్తున్న చాలా కంపెనీలు ఈ ఏడాది జనవరిలో ఉద్యోగులను ఆఫీస్ కు పిలవాలని భావించాయి. కానీ అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒమిక్రాన్ అడుగు పెట్టింది. దీంతో కేసుల సంఖ్య కేవలం వారం రోజుల్లోనే భారీ స్థాయిలో పెరిగాయి. వ్యాప్తి కూడా ఎక్కువ ఉండడంతో నాడు తీసుకున్న నిర్ణయాన్ని ఆయా సంస్థలు పునరాలోచించి వెనకడుగు వేశాయి. ఈ నేపథ్యంలోనే వర్క్ ఫ్రం హోం మరోమారు పొడిగించాయి. ఇలా ఆ నాడు ఆఫీసుకు పిలవాలి అని భావించిన కంపెనీలు అన్నీ కూడా నేడు ఉద్యోగులను వెనక్కి పిలిపించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

# క్యాష్‌లెస్ క్లెయిమ్ తిరస్కరిస్తే.. కుదరదు

కరోనా రెండో విడతలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోంది. ఆరోగ్య బీమా కలిగిన వారు సాధారణంగా నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య చికిత్సలను పొందొచ్చు. కానీ, ప్రస్తుత కరోనా మహమ్మారి కాలంలో చాలా ఆస్పత్రులు నగదు చెల్లించేవారికే చికిత్సలు అందిస్తూ బీమా ప్లాన్లపై నగదు రహిత వైద్య సేవలను తిరస్కరిస్తున్నాయి. దీంతో ఐఆర్‌డీఏఐ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. నగదు రహిత కరోనా చికిత్సల క్లెయిమ్‌లను తిరస్కరించొద్దంటూ బీమా కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఆస్పత్రులతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పాలసీదారులకు నగదు రహిత వైద్య చికిత్సలు అందేలా చూడాలని కోరింది. కొన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులు కరోనా చికిత్సలకు అధిక రేట్లను వసూలు చేయడమే కాకుండా.. నగదునే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆస్పత్రుల వైఖరి వల్ల పాలసీదారులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రా ణాలను కాపాడుకోవాల్సిన పరిస్థితుల్లో నగదు కోసం పాట్లు పడేలా పరిస్థితులను ఆస్పత్రులు మార్చేశాయి. ఇటువంటి ప్రతికూలతలు ఎదురైతే పాలసీదారుల ముందున్న మార్గాలేంటో చూద్దాం...

బీమా సంస్థలు, ఆస్పత్రులు కుదుర్చుకున్న సేవల ఒప్పందాన్ని అమలు చేసే దిశగా బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏఐ) ఇప్పటికే రెండు పర్యాయాలు సర్క్యులర్‌లను జారీ చేసింది. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి.. నిబంధనలను పాటించాలంటూ ఆస్పత్రులను కోరింది. "నగదు రహిత చికిత్సలు అందుబాటులో ఉన్నట్టు పాలసీదారు గుర్తించినట్టయితే.. పాలసీ ఒప్పందం మేరకు ఆయా నెట్‌వర్క్ ఆస్పత్రిలో నగదు రహిత వైద్యం పాలసీదారుకు అందేలా బీమా సంస్థలు చర్యలు తీసుకోవాలి" అని తన ఉత్తర్వుల్లో ఐఆర్‌డీఏఐ కోరింది.

నగదు రహిత వైద్యాన్ని ఆస్పత్రి తిరస్కరిస్తే.. అందుకు వీలు కల్పించాలని కోరుతూ పాలసీదారులు థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్ (బీమా సంస్థ తరఫున క్లెయిమ్ సేవలు అందించే మూడో పక్షం/టీపీఏ)కు అధికారికంగా తెలియజేయాలి. అప్పటికీ నగదు రహిత వైద్యం లభించకపోతే.. ఆస్పత్రికి వ్యతిరేకంగా బీమా సంస్థకు నేరుగా ఫిర్యాదు దాఖలు చేయాలి. నగదు రహిత వైద్యం పాలసీదారులకు ఎంతో శ్రమను తప్పిస్తుంది. కనుక ఒక నెట్‌వర్క్ ఆస్పత్రి ఈ సేవను తిరస్కరించినట్టయితే.. అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ సమయం వేచి చూసే పరిస్థితి ఉండదు. అటువంటి సందర్భాల్లో మరో నెట్‌వర్క్ ఆస్పత్రికి వెళ్లి నగదు రహిత చికిత్సలను తీసుకోవడం ఒక పరిష్కారం. దీనివల్ల పాలసీదారులు తమ జేబుల నుంచి భారీగా వ్యయం చేయాల్సిన ఇబ్బంది తప్పుతుంది.

# హైదరాబాద్ టూ విశాఖ.. సినీ పరిశ్రమ.. దారెటు...

హైదరాబాద్, : సినిమా పరిశ్రమను విశాఖపట్నానికి ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వం అక్కడ స్టుడియోల నిర్మాణం, షూటింగుల కోసం భూసేకరణకు అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించేసింది. విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి పరిసర ప్రాంతాల్లో సినీ పరిశ్రమ కోసం ప్రత్యేకంగా భూ నిధిని ఏర్పాటు చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు తెలుస్తోంది. సినీ స్టుడియోలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే ప్రైవేటు వ్యక్తులకు కూడా భూములు కేటాయించాలని జగన్ రెడ్డి సర్కార్ నిర్ణయించిందని అంటున్నారు.అయితే.. సినీ పరిశ్రమ ఏపీకి వస్తుందో రాదో తెలీదు కానీ.. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి, ఆర్థికంగా దివాళా తీసిన ఏపీ పరిస్థితిని చూసిన పారిశ్రామికవేత్తలు మాత్రం ఒక్కొక్కరుగా హైదరాబాద్ తరలిపోతున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక పరిస్థితికి తోడు వైసీపీ సర్కార్ చేతకాని తనం, జగన్ రెడ్డి మొండి వైఖరితో విసిగిపోయిన పారిశ్రామికవేత్తలు వలసబాట పట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇప్పటికే 6 లక్షల 20 కోట్ల అప్పుల్లో ముంచేసిన వైసీపీ సర్కార్ ఏ ఒక్క పరిశ్రమకూ కనీస సౌకర్యాలు, రాయితీలు కూడా కల్పించలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే తెచ్చిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించే దుస్థితిలోకి ఏపీ వెళ్లిపోయిందని ఆర్థిక రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏపీకి రాజధాని నగరం లేకుండా చేయడమే కాకుండా.. కనీస వసతి రహదారులు కూడా లేని దుస్థితికి ఏపీని తీసుకెళ్లింది వైసీపీ సర్కార్. ఒక పక్కన సౌకర్యాలు ఉండవు, మరో పక్కన రాయితీలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆపైన ఎవరైతే నాకేంటి అనే మొండివైఖరి.. ముడుపులు ముట్టనిదే ఏ పనీ జరగని దుస్థితి.. ఇలాంటి పరిస్థితుల్లోనే పారిశ్రామికవేత్తలు పక్కరాష్ట్రానికి దారి వెతుక్కునేలా చేశాయనే విమర్శలు వస్తున్నాయి.నిజానికి రోజువారీ కార్యక్రమాల కోసం కూడా అప్పులు చేయాల్సిన దుస్థితిలోకి ఏపీని జగన్ సర్కార్ నెట్టేసిందని అంటున్నారు. రాజధానిని నిర్మించరు, రోడ్లు వేయరు. విద్యుత్ కొరత సమస్య వచ్చి పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖ, తిరుపతి, రాజమండ్రిల్లో సినీ పరిశ్రమ కోసం భూములు కేటాయిస్తామంటూ జగన్ సర్కార్ ముందుకు రావడం వెనుక పెద్ద స్కెచ్ ఏదో ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సినిమా స్టూడియోల కోసం ఇచ్చిన భూముల పరిసరాల్లో రియల్ ఎస్టేట్ దందా చేసి, భారీగా కాసులు దండుకోవాలనే కుతంత్రం ఏదో ఈ నిర్ణయం వెనుక ఉందని అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఏర్పాటవుతుందని అనేక మంది పారిశ్రామికవేత్తలు కోట్లాది రూపాయలు పెట్టుబడులతో గతంలో ముందుకు వచ్చారు. అయితే.. రాజధాని పరిస్థితి అయోమయంగా మారడంతో వారంతా మనసు మార్చుకుని, ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారంటున్నారు. వైసీపీ సర్కార్ అనాలోచిత విధానాలతో ఖజానా ఖాళీ అయిపోయింది. ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలతో పెట్టుకున్నారు. అభివృద్ధి జాడ కంచు కాగడా పెట్టి వెదికినా కనిపించడం లేదు. పైపెచ్చు వంది మాగధులు, అస్మదీయులకు నామినేటెడ్ పోస్టుల పేరిట కోట్లాది రూపాయలు దోచిపెడుతున్న వైనం. చివరికి ఏపీ ఇంతలో ఆర్థికంగా కోలుకునే పరిస్థితి ఏ కోశానా కనిపించడం లేదని అంటున్నారు. అసలు సంగతి అలా ఉంచి.. వడ్డీలు కూడా కట్టలేనంతగా దిగజారిపోయిన ఏపీని ఎవరు గట్టెక్కిస్తారో.. ఎలా గాడిలో పెడతారో అని ప్రజలు ఆశగా చూస్తున్నారు.

# పొగాకు క్యూరింగ్‌కు మల్టీ పర్పస్ డ్రయర్ల నిర్మాణం..

## మెట్ట ప్రాంతంలో 17 యూనిట్ల ఏర్పాటు..





అమరావతి: కూలీల కొరత తీవ్రం కావడంతో రైతులు వ్యవసాయంలో యాంత్రీకరణ వైపు మొగ్గు చూపుతున్నారు. యాంత్రీకరణను ప్రభుత్వం ప్రోత్సహించి రాయితీలు కల్పించడంతో ఎక్కువ మంది రైతులు సాగులో మెషీన్ల సాయంతో లబ్ధిపొందుతున్నారు. పొగాకు సాగుకు కూలీల సమస్య ఏర్పడడంతో పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతం రైతులు యంత్రాల సాయం తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పొగాకు క్యూరింగ్ విధానంలో మార్పులు తీసుకొస్తున్నారు. సాధారణంగా తోటలోని పొగాకు రెలిసి బ్యారన్ వద్దకు తీసుకువచ్చి కర్రలకు అల్లి బ్యారన్‌లో ఉంచి క్యూరింగ్ చేస్తారు. ఈ విధానం వల్ల ఉత్పత్తి వ్యయం పెరగడంతో పాటు కూలీల సంఖ్య ఎక్కువ అవసరం. ఈ విధానానికి స్వస్తి పలకడానికి విదేశాల్లో అవలంభిస్తున్న నూతన టెక్నాలజీని తీసుకువచ్చారు. జర్మనీలో రైతులు ఏర్పాటు చేసిన లూజ్‌లీఫ్ బ్యారన్లను పరిశీలించిన అధికారులు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా బ్రెజిల్ నుంచి పరికరాలను దిగుమతి చేసుకుని జిల్లాలోని గోపాలపురం, యర్నగూడెంలో బ్యారన్లు నిర్మించారు. సుమారు రూ.9 లక్షల వ్యయంతో బ్యారన్ నిర్మించి ప్రయోగాత్మకంగా క్యూరింగ్ చేశారు. దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ఐటీ–సీ భాగస్వామ్యంతో ఈ ఏడాది గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో 14 యూనిట్ల నిర్మాణం చేపట్టారు. వీటిని పొగాకు క్యూరింగ్‌కు మాత్రమే కాకుండా మల్టీపర్పస్ యూనిట్లు–గా వినియోగిస్తున్నారు.

చిట్యాలలో 4 యూనిట్ల నిర్మాణం..: మల్టీపర్పస్ యూనిట్ ఖరీదు రూ.9 లక్షలుగా ఉంది. ఐటీ–సీ రూ.3 లక్షలు, పొగాకు బోర్డు రూ.3 లక్షలు ఇస్తుండగా, రైతు వాటాగా రూ.3 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. గోపాలపురం మండలంలోని చిట్యాలలో ఈ ఏడాది 4 యూనిట్లు నిర్మిస్తున్నారు. పొగాకు క్యూరింగ్‌తో పాటు కొబ్బరి, మొక్కజొన్న, అల్లం, పసుపు వంటి పంటలు డ్రై చేస్తున్నారు. 2,500 కొబ్బరి కాయలు ఒకేసారి డ్రై చేస్తున్నారు. దీనికి 30 గంటల సమయం పడుతుంది. 25 క్వింటాళ్ల మొక్కజొన్న గింజలను 12 గంటల్లో డ్రై చేస్తున్నారు. శీతాకాలం, వర్షాకాలంలో యూనిట్ బాగా ఉపయోగపడుతుంది. డ్రై చేసిన పంటను గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ చేసుకోవచ్చని రైతులు అంటున్నారు. మల్టీపర్పస్ యూనిట్ల వల్ల రైతుకు 50 శాతం ఖర్చు తగ్గుతుంది. కూలీల అవసరం ఉండదు. పొగాకు రైతులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. సాధారణ పద్ధతిలో రెండు బ్యారన్లు క్యూరింగ్ చేసే పొగాకును లూజ్‌లీఫ్ బ్యారన్‌లో ఒకేసారి చేయవచ్చు. సాధారణ పద్ధతికి, లూజ్‌లీఫ్ బ్యారన్‌లో క్యూరింగ్ చేసే విధానానికి బ్యారన్‌కు సుమారు రూ.1.50 లక్షల తేడా వస్తుందని రైతులు తెలిపారు. బ్యారన్‌కు రెండు క్వింటాళ్లు పొగాకు ఆదా అవుతుంది. లూజ్‌లీఫ్ బ్యారన్‌కు ఆటో ప్యానల్ బోర్డు ఏర్పాటు– చేశారు.

క్యూరింగ్‌లో టెంపరేచర్ హెచ్చు తగ్గులను బోర్డులోని సెన్సార్ పరికరం సరి చేసుకుంటుంది. ఒకేసారి 1200 నుంచి 1300 కిలోల పొగాకు క్యూరింగ్ అవుతుంది. రైతులకు అన్ని విధాలుగా ఉపయోగం..: పొగాకు క్యూరింగ్ కోసం ఏర్పాటు చేసిన లూజ్ లీఫ్ బ్యారన్లు మల్టీపర్పస్ యూనిట్లుగా ఉపయోగపడుతున్నాయి. పొగాకు క్యూరింగ్‌తో పాటు డ్రయర్‌గా ఉపయోగిస్తున్నాం. కొబ్బరి, మొక్కజొన్న, పసుపు, అల్లం వంటి పంటల్ని డ్రై చేసి నిల్వ ఉంచుతున్నాం. కూలీల సమస్యను అధిగమించమించడంతోపాటు పంట నాణ్యత బాగుంటుంది. బ్యారన్‌కు ఏడాదికి రెండు క్వింటాళు పొగాకు ఆదా అవుతుంది.

# ఉక్రెయిన్-రష్యా యుద్ధం.. వెనక్కి వచ్చేసిన ఎయిర్ ఇండియా విమానం

న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌పై రష్యా మిలిటరీ ఆపరేషన్ ప్రారంభించింది. దీంతో దేశంలోని విమానాశ్రయాలు, గగనతలాన్ని ఉక్రెయిన్ మూసింది. ఈ నేపథ్యంలో.. ఆ దేశంలో ఉన్న భారత విద్యార్థులను వెనక్కి తీసుకొచ్చేందుకు కీవ్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం వెనక్కి వచ్చేసింది. గురువారం ఉదయం 7.30 గంటలకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ విమానాశ్రయం నుంచి 'ఏఐ 1947' ఎయిర్ ఇండియా విమానం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు బయల్దేరింది.

అయితే రష్యా యుద్ధం నేపథ్యంలో గగనతలాన్ని మూసేస్తున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. దీంతో ఎయిర్ మిషన్ సూచన మేరకు అధికారులు విమానాన్ని మళ్లీ భారత్‌కు మళ్లించారు. కాగా, కీవ్ నుంచి బయల్దేరిన ఓ విమానం గురువారం ఉదయం 7.45 గంటలకు ఢీల్లీకి చేరింది. అందులో 182 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. గతంలో ఉక్రెయిన్‌లో జరిగిన అంతర్గత పోరులో మలేషియాకు చెందిన విమానం కూలిపోయిం ది. 2014లో రష్యా అనుకూల వేర్పాటువాదులు, ఉక్రెయిన్ సైన్యానికి మధ్య భీకర పోరు జరిగింది. ఈ క్రమంలో వేర్పాటువా దులు మలేషియా విమానాన్ని కూల్చివేశారు. దీంతో విమానంలోని 298 మంది మృతిచెందారు.




# రష్యా ఉక్రెయిన్ ఉద్రిక్తతల ప్రభావం మనపై ఎంత?



న్యూఢిల్లీ: ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందని అంటారు. రష్యా ఉక్రెయిన్ ఉద్రిక్తతల ప్రభావం మనపైన అలాగే పడుతుందన్న ఆందోళనలున్నాయి. ప్రపంచమే కుగ్రామంగా మారిన ఈ డిజిటల్ యుగంలో ఎక్కడ చీమ చిటుక్కుమన్నా అన్ని దేశాలకూ కష్టనష్టాలు తప్పవు. ఉక్రెయిన్‌లో ఉన్న భారతీయ విద్యార్థుల భద్రత పాటు రాబోయే రోజుల్లో సహజవాయువు దగ్గర్నుంచి గోధుమల వరకు అన్ని రకాల ధరలు పెరిగిపోయి సామాన్యుడి నడ్డి విరుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్‌లో దాదాపుగా 20 వేల మంది భారతీయులు ఉన్నారు. వీరిలో ఎక్కువగా మెడికల్ విద్యార్థులే. ఫార్మా, ఐటీ రంగ నిపుణులూ ఉన్నారు. ఇప్పుడు వారి భద్రతపై ఆందోళన నెలకొంది. వారిని వెనక్కి తీసుకురావడానికి భారత్ ప్రత్యేకంగా విమానాలు నడుపుతోంది. రష్యాపై ఆయుధాల కోసం మనం ఎక్కువగా ఆధారపడి ఉన్నాం. ఎస్?400 క్షిపణి వ్యవస్థ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. అమెరికా రష్యాపై ఆంక్షల నేపథ్యంలో ఈ ఒప్పందం రద్దు కోసం అగ్రరాజ్యం నుంచి మనపై కూడా ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఉద్రిక్తతల్లో చైనా పాత్ర కూడా మనపై ప్రభావాన్ని చూపిస్తోంది. 2020 జూన్‌లో గల్వాన్ ఘర్షణల తర్వాత చైనాతో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. డ్రాగన్ దేశంతో రష్యాకి మంచి స్నేహబంధం ఉండడంతో పాటు అక్కడ ప్రభుత్వంలో పరపతి కూడా ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వానికి పుతిన్ ప్రభుత్వంపై గట్టి విమర్శలు చేయలేక, ఉక్రెయిన్‌కి మద్దతునిచ్చే పరిస్థితి లేక ఎటూ మొగ్గు చూపించకుండా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. 2014 నుంచి చమురు ధరలు కనీవినీ రీతిలో పెరిగిపోతున్నాయి. ముడి చమురు బారెల్ ధర 100 డాలర్లకి సమీపంలో ఉంది. యూరప్ దేశాలకు రష్యా నుంచే చమురు సరఫరా జరుగుతుంది. రష్యాపై ప్రపంచ దేశాల ఆంక్షలతో బారెల్ ధర 150 డాలర్లకు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా భారత్‌లో పెట్రోల్ ధరలు లీటర్‌కి రూ.7?8 రూపాయలు పెరిగే అవకాశం ఉంది. భారత్‌కి అవసరమైన చమురులో 85శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. దీంతో చమురు దిగుమతుల వ్యయం తడిసిమోపెడు అవుతుంది. కరోనా సంక్షోభం ఆహార ధాన్యాల ఎగుమతి దిగుమతులపై తీవ్రంగానే ప్రభావం చూపిస్తోంది. గోధుమల ఎగుమతిలో రష్యా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంటే, ఉక్రెయిన్ నాలుగో స్థానంలో ఉంది.

ఈ రెండు సమరానికి సై అనడంతో వాటి ధరలు కూడా ఆకాశాన్నంటే అవకాశాలున్నాయి. బీరు తయారీకి వాడే బార్లీ గింజలు అధికంగా ఉక్రెయిన్‌లో పండుతాయి. కరోనా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుం టున్న బీరు కంపెనీలకూ ధరాభారం తప్పదు. వంట నూనె ధరలు కూడా మరింతగా పెరిగే చాన్స్ ఉంది. ప్రపంచ దేశాల్లో సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉత్పత్తిలో ఉక్రెయిన్ మొదటి స్థానంలో ఉన్నందున వాటి ధరలకి రెక్కలు రావచ్చు. రష్యాపై ఆంక్షల కారణంగా పలాడియమ్ లోహం ఎగుమతులు నిలిచిపోతాయి. ఆటోమేటివ్ ఎగ్జాస్ట్ సిస్టమ్స్, మొబైల్ ఫోన్లలో దీనిని వాడతారు. దీంతో వీటి ధరలు కూడా పెరిగే అవకాశాలున్నాయి.

# ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారం.. అదే శాపమయింది..!



సాధారణంగా ఫుడ్ పాయిజనింగ్ అంటే సాధారణంగా వాంతులవడం, ఆహారం జీర్ణం కాకపోవడం వంటివి జరుగుతాయి. ఫుడ్ పాయిజినింగ్ కారణంగా ఒక్కోసారి కొన్ని కేసుల్లో ప్రాణంతకం కూడా కావచ్చు కానీ చాలావరకు సురక్షితంగా బయటపడతారు. కానీ ఇక్కడొక వ్యక్తికి ఫుడ్ పాయిజినింగ్ అతని జీవితాన్ని అత్యంత విషాదమయంలోకి నెట్టేసింది. అసలేం జరిగిందంటే...అమెరికాకు చెందిన 19 ఏళ్ల వ్యక్తి ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారాన్ని వేడిచేసుకుని తినడం అతనికి అలవాటు. ఎప్పటిలాగానే రెస్టారెంట్ నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని ఫ్రిజ్‌లోంచి తీసి వేడిచేసుకుని తిన్నాడు. అయితే అతను తిన్నవెంటనే వాంతులు చేసుకుని తీవ్ర అశ్వస్థకు గురైయ్యాడు. దీంతో అతని స్నేహితుడు ఆసుపత్రితో జాయిన్ చేశాడు. ఆసుపత్రికి వెళ్లిన కొద్ది సేపట్లోనే అతని బీపీ పడిపోయి పరిస్థితి క్రిటికల్ అయిపోయింది. దీంతో వైద్యులు అతనికి వైద్యా పరీక్షలు నిర్వహించారు. కానీ అతనికి ఏమైందో అసలు అర్థం కాలేదు. కాసేపటకికి అతని శరీరం దద్దుర్లుగా మారి ఎర్రగా గాయాలు ఏర్పడటం తీవ్ర నోప్పి రావడం జరిగింది. దీంతో అతన్ని హెలికాప్టర్ సాయంతో మెరుగైన చికిత్స నిమిత్తం యూఎస్‌లోని మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ వైద్యులు మెనింగోకాకల్ అనే అంటు వ్యాధి వచ్చినట్లు తెలిపారు. అయితే మెనింగోకాకల్ అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తుంది కానీ టీకాతో నివారించవచ్చు. మెనింగోకోకల్ వ్యాధిని యాంటీబయాటిక్స్‌తో చికిత్స చేస్తారని డాక్టర్లు తెలిపారు. కానీ రోగికి అతని మిడిల్ స్కూల్ వయసులో మెనింగోకాకల్ వ్యాక్సిన్ తీసుకున్నాడని అయితే అతను 16 ఏళ్ల ప్రాయంలో తీసుకోవల్సిన రెండు డోసుల వ్యాక్సిన్‌ని తీసుకోలే దని వెల్లడించారు. ఈ వ్యాధి కారణంగా అతని శరీరం తీవ్ర ఇన్ఫెక్షన్‌కి గురవ్వడంతో కాలి వేళ్లను చేతి వేళ్లను తీసేశారు. ప్రమాదవశాత్తు ఆ ఇన్ఫెక్షన్ మెదడుకి వ్యాపించలేదు. అయితే ఆ టీనేజర్ ఇప్పుడు కోలుకున్నాడు గానీ ఆ వ్యాధి కారణంగా ఇప్పుడు చాలా రకాల దీర్ఘకాలిక సమస్యలను ఎదుర్కొంటున్నాడు. దీంతో ఏదైనా ఫిట్‌నెస్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించే ముందు లేదా మీ ఆహారంలోఏవైనా మార్పులు చేసే ముందుఎల్లప్పుడూ మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ని సంప్రదించండి.

## యుద్ధం ఎఫెక్ట్ : వంద డాలర్లకు పెరిగిన క్రూడాయిల్ ధర

రష్యా ఉక్రెయిన్ దేశంపై యుద్ధం ప్రారంభించడంతో గురువారం ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర బ్యారెల్ 100 డాలర్లకు చేరింది. రష్యా ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద చమురు ఉత్పత్తిదారు. ఇది ప్రధానంగా యూరోపియన్ రిఫైనరీలకు ముడి చమురును విక్రయిస్తుంది. గడిచిన ఏడేళ్లలో తొలిసారిగా అంతర్జాతీయ మార్కెటులో ముడి చమురు బ్యారెల్ ధర 100 డాలర్ల మార్కును తాకింది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వల్ల 2014వ సంవత్సరం తర్వాత తొలిసారిగా చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు చేరాయి. 2014వ సంవత్సరంలో ముడిచమురు బ్యారెల్ ధర 100 డాలర్లను అధిగమించింది. ఈ యుద్ధం వల్ల ఇంధనంతోపాటు గోధుమలు, లోహాల ధరలు పెరగనున్నాయి. ఇటీవల కరోనా లాక్ డౌన్ల తర్వాత సంక్షోభం నెలకొంది. ఈ యుద్ధం ప్రపంచ ఇంధన సరఫరాలకు అంతరాయం కలిగిస్తుందనే ఆందోళన రేకెత్తిస్తోంది.



## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

### – జాతీయ అధ్యక్షుడు కొల్లూరి మల్లేశ్

పెద్దపల్లి: మకిలి దుస్తులను చేతులతో శుభ్రం చేసే రజకులే అంటరానితనానికి అస్పృశ్యతకు నిదర్శనమని, అలాంటి వృత్తిని జీవనోపాదిగా చేసుకుని బతుకుతున్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేయాలని మన రజక సంఘం జాతీయ అధ్యక్షుడు కొల్లూరి మల్లేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ అధ్యక్షతన గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలోని 17రాష్ట్రాల్లో రజకులకు ఎస్సీ రిజర్వేశన్లను అక్కడి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, ఇటీవలే మధ్యప్రదేశ్ లోని బీజేపీ పాలిత ప్రభుత్వం సైతం ఎస్సీలుగా గుర్తిస్తూ జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే, రిజర్వేషన్లపై పార్లమెంట్లో బిల్లు చేయడానికి అవకాశం ఉందని, వెంటనే తెలంగాణా ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం లేఖ రాసినా గానీ, తెలంగాన ప్రభుత్వం స్పందిచకపోవడం భాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకు ఎస్సీ రిజర్వేషన్లు కలిపించడం వల్ల దళితులకు ఎలాంటి అన్యాయం జరుగదని, కమిషన్ పేరుతో కాలాయాపన చేయకుండా కేంద్రానికి వారం రోజుల్లోగా నివేదికలు పంపాలని పేర్కొన్నారు. రజకులను ఎస్సీలుగా ప్రకటించినట్లయితే మిగతా కులాల వారితో పాటు సమానంగా విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ అంశాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెరుగవుతాయని అభిప్రాయం వెలిబుచ్చారు. అదేవిదంగా, కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రజకులకు ఆధునిక సాంకేతికత కలిగిన మిషన్లను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని, దొభీఘాట్లను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ద్వారా ద్వారా కాకుండా, వ్యక్తిగత అవసరా ల కోసం ఏర్పాటైన రజక కుల సంఘాలపై ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి రామ్మూర్తి, దొడ్డుపల్లి జగదీశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి అశోక్, బొడ్డుపల్లి సంపత్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా బలగగాల స్థయిర్యం దెబ్బతీయొద్దు !

పుల్వామా ఘటన..సర్జికల్ స్ట్రయిక్స్‌పై రెండేళ్లు దాటినా ఇంకా విమర్శలు చేయడం రాజకీయ నాయకు లకు సరికాదు. ఒకవేళ ఈ ఘటనలతో మోడీ రాజకీయ లబ్ది పొందాలనుకుంటే... అంతక న్నా ఎక్కువగా విపక్ష పార్టీలు లబ్దికోసం యత్నిస్తున్నాయనే చెప్పాలి. ఎందుకుంటే ఈ విషయం చాలా సున్నితమైనది. అది కూడా భద్రతాదళాల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదు. మన సైనికులు ఎందరో వారి జీవితాలను త్యాగంచేసి పోరాడుతున్నారు. ఒకవైపు చైనా మరోవైపు పాక్ కయ్యానికి కాలుదువ్వు తోంది. నిరంతరంగగా వీరితో మన దళాలు పోరాడుతున్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పదేపదే దీనిని ప్రస్తావించడం, తాజాగా తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా దీనిని రాజకీయం చేయాలని చూడడం సరికాదు. సర్జికల్ స్ట్రయిక్స్ జరిపాక సైన్యానికి స్వేచ్ఛను ఇచ్చారు. ఆ తరవాతనే సరిహద్దుల్లో ఇప్పుడు బారత్ గట్టిగా పోరాడగలుగుతోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలో మన బలగాలు నిత్యం పోరాడుతున్నాయి. వారి జీవితాలను ఆత్మాహుతి చేస్తున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో భారత్ వ్యతిరేక ప్రకటనలు పాక్ ప్రేరేపిత సంస్థల నుంచే వస్తున్నాయి. ఇకపోతే అధికార విపక్ష పార్టీల మధ్య విమర్శలు ప్రతివిమర్శలు వేడెక్కుతున్నాయి. ఇది పాక్‌కు కలసివచ్చే అంశంగా చూడాలి. ఇటీవల భారత్ వ్యతిరేకతకు పాల్పడుతున్న అనేక యూట్యూబ్ ఛానళ్లను కూడడా నిషేధించిన విషయం ఇక్కడ గమనించాలి. పుల్వామా ఉగ్రదాడిపై విపక్ష కాంగ్రెస్, అధికార బీజేపీల మధ్య మాటల యుద్ధం మళ్లీ మొదలు కావడం అన్నది భారత వ్యతిరేక శక్తులకు ఆజ్యం పోసేదే తప్ప మరోటి కాదు. 947, 1965, 1971 నాటి యుద్ధాల్లో కూడా మన సైనికులు వీరోచితంగా పోరాడి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పిన విషయాన్ని మరువరాదు. వీరజవాన్ల త్యాగాలు వృథాగా పోవని, ఇప్పుడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ మాదిరిగా భద్రతపై రాజీపడ బోమని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. ఓ వైపు భద్రతా బలగాలు, ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని చెబుతూనే హస్తం పార్టీ అడపాదడపా తన అసలు రంగును బయటపెట్టుకుంటున్న తీరు సరికాదు. విమర్శలకు కూడా ఓ హద్దుండాలి. సర్జికల్ స్ట్రయిక్స్ జరిగాయా..జరిగితే రుజువేదని కెసిఆర్ ఇప్పుడు ప్రశ్నించడం కూడా దేశ బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయడం తప్పమరోటికాదు. రాజకీయాలు వేరు..దేశ భద్రత వేరని పాలకులు గగుర్తించాలి. ముంబై దాడులే కావచ్చు...పార్లమెంట్‌పై ఉగ్రదాడి కావచ్చు... వూరి నరమేధం కావచ్చు...తాజాగా పుల్వామా కావచ్చు..ఏ విషయంలోనూ పాక్‌కు గట్టి బుద్ది చెప్పేలా భారత్ ఎప్పటికప్పుడు యత్నిస్తూనే ఉంది. మనలో విభేదాలను దీనిని అలుసుగా తీసుకుని పాక్ దూకుడుగా ప్రవర్తిస్తోంది. పుల్వామా ఉగ్రవాద దాడి తరవాత భారత సైన్యం దుందుడుకు, దుస్సాహస చర్యలకు దిగడానికి వెనకాడడం లేదు. సైనిక పరంగా జవాబివ్వాల్సిన చోట ఎక్కడా మన బలగాలు వెనక్కి తగ్గగడం లేదు. భారత సైన్యానికి ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిందేనని సైన్యానికి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఆదేశాలివ్వడం మనం గమనించాలి. పుల్వామా ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్ హస్తం లేదనీ, భారత్‌లోనే ఆ దాడికి కుట్ర పన్ని అమలు చేశారని పాక్ వాదించడం ద్వారా తప్పించుకునే ప్రయత్నాలుచేసింది. అలాగే సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత కూడా ఇలాంటి బుకాయింపులే పాక్ నుంచి వచ్చాయి. కానీ అభినవ్ బింద్రా పట్టుబడ్డ తీరు తరవాతి పరిణామాలు మనకు తెలిసిందే. పుల్వామా ఘటన తరవాత దేశమంతటా అసువులు కోల్పోయిన జవాన్లకు సానుభూతి వెల్లువ మాత్రమే కాదు, కశ్మీర్‌లో ఉగ్రవాదుల పట్ల, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ పట్ల తీవ్ర వ్యతిరేకత కూడా పెల్లుబికింది. ఆక్రమిత కశ్మీర్‌పై భారత సైన్యం దాడి చేస్తుందని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేస్తుందని, మసూద్ అజర్ లాంటి ఉగ్రవాదులను హతమారుస్తుందని రకరకాల అంచనాలు ప్రచారం అయ్యాయి. మోదీ ఈ అవకాశాన్ని వదులుకోరు.. పాక్‌కు ఏదో రీతిలో బుద్ధి చెబుతారని ప్రజలంతా భావించారు. అయితే అంతర్జాతీయంగా ఉన్న ఒత్తిళ్లను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. సీమాంతర ఉగ్రవాదాన్ని అనేక సందర్భాల్లో విమర్శించి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అసమర్థ వ్యాఖ్యలుచేయడం సరికాదు. 2014లో మోదీ అధికారంలోకి రావడానికి పాకిస్థాన్, సీమాంతర ఉగ్రవాదం పై ఆయన చేసిన ప్రకటనలు కూడా ఎంతో కొంత కారణమయ్యాయన్న విషయం కాదనలేము. అయితే నిఘా విభాగాలను మోడీ సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. పుల్వామా, కార్గిల్ రెండూ పాకిస్థాన్ ప్రేరేపిత ఘటనలే అన్నది ముమ్మాటికి నిజం. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నరేంద్రమోదీ కశ్మీర్ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలు అక్కడ ప్రజాస్వామ్య వాతావరణం ఏర్పడేందుకు, మానవీయ విలువలు ఏర్పడేందుకు, కశ్మీరీలను మనలో కలుపుకునేందుకు దోహదం చేసాయి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పెద్ద విజయాన్ని సాధించాం. అక్కడ తన్ని తరిమివేయబడ్డ కాశ్మీర్ పండిట్లకు ఆదరణ దక్కింది. వారిలో ధైర్యం వచ్చింది. ఉగ్రవాద చర్యలను అరికట్టే కార్యక్రమాలు ముమ్మరంఅయ్యాయి. కాశ్మీర్‌లో ప్రస్తుత పరిస్థితులు చూస్తూంటే దీర్ఘకాలం హింసాయుత ఘర్షణలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటిని తట్టుకుని ముందుకు సాగాలి. అలాగే అక్కడ ప్రజలను గత పాలకలుఏ పరోక్షంగా ప్రేపిస్తున్నారు. చాలామందదికి పాక్‌తో సంబంధాలు ఇప్పటికీ ఉన్నాయి. వీటిని కాదనలేం. ఈ క్రమంలో దేశభద్రతా చర్యల విషయంలో మనమంతా సంయమనంతో విమర్శలు చేయాలి. మన ప్రకటనలు పాక్‌కు,చైనాకు ఉప్పందించేలా ఉండరాదు.